స్థాపకులు : నల్లూరి వెంకట్రామనారాయణులు

వ్యవస్థాపక : నల్లూరి వీరాంజనేయులు

జమీన్‌రైతు

సంపుటి : 77 సంచిక :6 10.2.2006 శుక్రవారం 12పేజీలు వెలపత్రి రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదుపరి శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కార్యక్రమాలకు అత్యాధునిక పరికరములతో , అన్ని రంగులతో డెకొరేటెడ్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజు వివిధ రకాల వెజిటేరియన్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3, Phones : 2317777 - 10 Lines

అసమ్మతికి వెరసి విస్తరణకు దూరం!

ముఖ్యమంత్రి చేత బలవంతంగా నైనా మంత్రివర్గ విస్తరణ జరిపించి తీరాలని ఎమ్మెల్యేలలో ఒక బలీయ వర్గం చేసిన ప్రయత్నం విఫలమైంది. మంత్రివర్గ విస్తరణ కోసం ఎమ్మెల్యేలు ఎంతగా ఆవురావురంటున్నది తెలిసిన సంగతే. పంతొమ్మిది

కాంగ్రెస్ రాజకీయాలలో ప్రతిపక్షం కంటే అంతర్గత అసమ్మతి వల్లనే ప్రమాదం జాస్తి అన్న నిజం ముఖ్యమంత్రికి బాగా తెలుసు. తన పాతికేళ్ల రాజకీయంలో అధిక భాగం ఆయన నిర్వర్తించిన కార్యం అదే కదా?


నెలల సుదీర్ఘ నిరీక్షణతో వారి కళ్లు కాయలు కాచిపోయి వున్నాయి. ముఖ్యమంత్రి ఇష్టానికే వదిలి పెడితే మాత్రం కనీసం మరొక ఆరేడు నెలల పాటు ఆ జోలికి వెళ్లడన్న నిజం ప్రతి ఒక్కరికీ తెలుసు. అందువల్ల ఎట్టైనా ఆయన మనసు మార్పించాలని ఒక వర్గం ఎమ్మెల్యేలు ప్రయత్నం చేశారు. కేంద్ర మంత్రివర్గ విస్తరణతో వారికా అవకాశం దొరికింది. అక్కడ ఆ ముచ్చట తీరిపోయింది కాబట్టి, ఇక్కడ కూడా తీర్చాలని; ఇంకా ఆలస్యం చేస్తే ఎమ్మెల్యేలు విసిగిపోయి అసమ్మతి కూటమి కట్టే ప్రమాదం వుందని ప్రచారం మొదలు పెట్టారు వీరు. పత్రికలలో వార్తలు వ్రాయించారు. ఈ నేపథ్యంలో వైఎస్ ఢిల్లీ పర్యటన పెట్టుకోవడంతో, మంత్రివర్గ విస్తరణ జరిపించమని ఢిల్లీ పెద్దల చేత చెప్పించే ప్రయత్నమూ చేశారు. అయితే వైఎస్ మాత్రం వాటినివేటినీ లెక్క చేయలేదు. ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీతో 45 నిమిషాల పాటు సమావేశమైన ఆయన, ఆ ప్రస్తావన మాత్రం తేకుండానే వెనక్కు తిరిగి వచ్చేశారు.

నిజానికి రాష్ట్ర స్థాయి మంత్రివర్గ విస్తరణ వంటి విషయాలలో తలదూర్చే తత్వం సోనియాగాంధీకి ఎప్పుడూ లేదు. ఆమె దగ్గర వుండే అహ్మద్ పటేల్, గులాం నబీ, అంబికా సోని వంటి వారు ఒకటి రెండు పేర్లు సిఫార్సు చేయవలసిందే తప్ప, తానుగా జోక్యం చేసుకోకపోవడం ఆమె అలవాటు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి రాజశేఖరరెడ్డికి కేంద్ర అనుమతి అవసరం కూడా లేదని చెప్తారు. ఎప్పుడో ఏడాది క్రితమే ఈ విషయంలో ఆయనకు అధిష్టానం నుంచి పూర్తి స్వేచ్ఛ లభించిందని చెప్తున్నారు. అందువల్ల ఇప్పుడు ప్రత్యేకంగా సోనియాగాంధీతో మాట్లాడడానికి ఆయన ఢిల్లీ వెళ్లవలసిన అవసరం ఎంతమాత్రం లేదు.

సోనియాగాంధీ చెప్పినా సరే, మంత్రి వర్గాన్ని విస్తరించే ఆలోచనలో లేదు ముఖ్యమంత్రి. కేంద్రంలో విస్తరణ తర్వాత జరిగిన పరిణామాలు ఈ విషయంలో ఆయన అభిప్రాయాన్ని మరింత గట్టి పరిచాయి. సోనియాగాంధీ అనికూడా లెక్క చేయకుండా తమ అసమ్మతిని, అసంతృప్తిని బహిర్గతం చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యులు. ఒకరకంగా ధిక్కార స్వరం విన్పించారు. రాయపాటి సాంబశివరావు, కెఎస్‌రావు, చింతామోహన్, వెంకటస్వామి వంటి వారు చేసిన ప్రకటనలు జాతీయ కాంగ్రెస్ వర్గాలలోనే ప్రకంపనలు పుట్టించాయి. వారు నేరుగా సోనియాగాంధీ అధికారాన్ని ప్రశ్నించినా వారిని బ్రతిమలాడుకోవడం తప్ప ఏమీ చేయలేక పోయింది అధిష్టానం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ జరిపితే ఏమి జరుగుతుందో ఇట్టే ఊహించుకోవచ్చు. పసిపిల్ల వాడికి కూడా అర్థమయ్యే పరిస్థితి అది. మంత్రి పదవులు రాని వారు ముఖ్యమంత్రిపై విరుచుక పడడం అత్యంత సహజంగా జరిగిపోతుంది. కాంగ్రెస్ రాజకీయాలలో ప్రతిపక్షం కంటే, అంతర్గత అసమ్మతి వల్లనే ప్రమాదం జాస్తి అన్న నిజం రాజశేఖరరెడ్డి గారికి బాగా తెలుసు. తన పాతికేళ్ల రాజకీయంలో అధిక భాగం ఆయన నిర్వర్తించిన కార్యం అదే కదా?

ఒకవేళ విస్తరణ జరిపినా ఆయన ఇవ్వదగిన పదవులు ఎనిమిది నుంచి పది లోపలే వుంటాయి. కానీ, మంత్రిత్వాలు ఆశించే వారి సంఖ్య మాత్రం యాభైకి పైగా వుంది. వారిలో కాదనలేని వారు, ఇవ్వక తప్పని వారితో మాత్రం జాబితా తయారు చేసినా పాతిక దాటుతుంది. బిల్లాల వారీ ప్రాతినిధ్యం, సీనియారిటీ, మాజీ మంత్రులుగా పనిచేసిన వారే అంత మంది వున్నారు. అందువల్ల మంత్రివర్గ విస్తరణ చేయడం అంటే లేనిపోని శత్రుత్వాలు తెచ్చుకోవడం తప్ప వేరు కాదు. పది మందిని సంతృప్తి పరిస్తే, రెండు లేదా మూడు పదుల మంది అసంతృప్తికి

తరువ ఆవ పేజీలో



సగం క్యాబినెట్‌తో చరిత్ర కెక్కుతున్న వై.ఎస్.

పూర్తి స్థాయి మంత్రి వర్గం లేకుండా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్న తొలి ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కుతున్నారు రాజశేఖరరెడ్డి. వచ్చే వారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఆయన క్యాబినెట్‌లో దాదాపు సగం స్థానాలు ఖాళీ. మొదట చేయడమే తక్కువ మందితో మంత్రివర్గ రూపకల్పన చేశాడు. అందులో నుంచి ఆరు మంది టిఆర్ఎస్ మంత్రులు తప్పుకున్నారు. ఆ స్థానాలు అట్లనే ఖాళీగా పెట్టారు. ఉన్న మంత్రులకే తలా కొన్ని శాఖలు పంచి పెట్టారు. వారు ఆ కొత్త శాఖలకు ఇన్‌ఛార్జి మంత్రులుగా తప్ప పూర్తి స్థాయి మంత్రులుగా చలామణి కాలేక పోతున్నారు. ఆయా శాఖల అధికారులు కూడా వారి మాటకు పెద్దగా విలువ ఇవ్వడం లేదు. కొందరు మంత్రుల దగ్గర ఆరేడు శాఖలు కూడా వున్నాయి. ముఖ్యమంత్రి వద్ద ముప్పయి వరకు శాఖలున్నాయి. సెక్రటరియేట్‌లోని మంత్రుల ఛేంబర్లలో సగం ఖాళీ; వున్న మంత్రుల ఛేంబర్లు మాత్రం అన్ని శాఖల ఫైళ్లతో, వాటి వెంట వచ్చే సిబ్బందితో క్రిక్కిరిసి పోతున్నాయి.

తరువ 7వ పేజీలో

పెళ్ళి పట్టు చీరలు, బంగారు ఆభరణాల కలయిక



వివాహ శుభ కలెక్షన్స్

కంచిపట్టు, ఫ్యాన్సీ
డిజైనర్ వర్క్ శారీస్
చుడీదార్స్, గాగ్రాస్
సూటింగ్స్ & షర్టింగ్స్

★ చెన్నై ధరలకే బంగారు అమ్మకాలు
★ వేలాది సరిక్రొత్త డిజైన్లు
★ రాళ్ళ నగలపై రాళ్ళ తూకం మినహాయింపు
★ Weight to Rate ఎక్స్ఛేంజ్
★ 91.6 బంగారు ప్యూరిటీచెక్ మిషన్
★ గ్యారంటీ కార్డ్

100% 91.6 బంగారు ఆభరణాలు

చందన బ్రదర్స్ G.T. రోడ్ నెల్లూరు

CHANDANA BROS CMR EXCLUSIVE Silks & Jewels AMPLE PARKING

చందన బ్రదర్స్ ప్రక్కన
G.T. రోడ్, నెల్లూరు

నెల్లూరు మేయర్ ఎవరు?

నెల్లూరు కార్పొరేషన్ మేయర్ ఎవరు? ఎన్నికలలో గెలిచింది పులిమి శైలజ అని అందరికీ తెలుసు. కానీ ఆమె నిజంగా మేయర్‌గా వ్యవహరించగలుగుతున్నారా అన్నది ప్రశ్న. మేయర్ అనేది ప్రతిష్టాంతకమైన పదవి. పురపాలనకే కాదు, నగరానికే ఆమె అధిపతి. చట్టం ప్రకారం కానీ, సాంప్రదాయం ప్రకారం కానీ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఆమె చెప్పిన మాటే జరగాలి. ఏ అధికారి అయినా ఆమె చెప్పినట్లే వినాలి. కానీ



అటువంటి సూచనలు, వాతావరణం కన్పించడం లేదు మన కార్పొరేషన్‌లో. నిష్టూరంగా కన్పించినా ఇది నిజం.


పులిమి శైలజ గారు రాజకీయంగా ధక్కామొక్కీలు తిన్న మహిళ కాదు. కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన సాధారణ గృహిణి. ఆమె మంచితనమే ఆమెనీ పదవికి ఎంపిక చేసింది. ఆమె తప్ప మరెవరిని ఆ పదవికి ప్రతిపాదించినా పరిస్థితి సానుకూలం కాదు అనే ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నారారోజు. కాంగ్రెసు పూర్తి మెజారిటీ వచ్చి వుంటే పరిస్థితి వేరుగా వుండేది. పూర్తిగా తన నిర్ణయం చెల్లే పరిస్థితి లేకపోవడం; తతిమా ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అంగీకారం కూడా తప్పనిసరి కావడంతో వివాదరహితమైన పులిమి శైలజను ఆ స్థానంలో అధివశింప చేశాడు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి గారు. అందరికీ తెలిసిన నిజం ఇది.

భానుశ్రీ కార్పొరేటర్ అయినా ఆమె పేరు లేకుండా ఏ ప్రారంభోత్సవ శిలాఫలకం సిద్ధం కావడం లేదు. ఎమ్మెల్యే ఆజ్ఞతోనే ఈ నిర్వాకం జరుగుతుంది. పులిమి శైలజ మేయర్ అయినా ఆయన దృష్టిలో మాత్రం భానుశ్రీయే మేయర్ కాబట్టి అధికారులు నిస్పిగ్గుగా వ్యవహరిస్తున్నారు.

పులిమి శైలజ గారి ఆ అతిమంచితనే ఇప్పుడు ఆమె పదవీ నిర్వహణకు అడ్డంకిగా మారుతున్నట్లు కన్పిస్తున్నది. అధికారులు ఆదేశాల కోసం ఆమె వైపు చూడడం లేదు. ఎమ్మెల్యే అనుగ్రహం ఎవరిపట్ల వుంటే వారినే ఆశ్రయిస్తున్నారు. నిత్య పాలనా వ్యవహారాలలో ఇది స్పష్టంగా కన్పడి పోతున్నది. నగరంలో మునిసిపల్ కార్పొరేషన్ తరపున జరిగే కార్యక్రమాలలో కూడా ఈ పరిస్థితి వ్యక్తం అవుతున్నది. ఈ ప్రక్కనే వున్న ఫొటో చూడండి. 27 డివిజన్‌లో భాగమైన దర్గామిట్ట రెవెన్యూ కాలనీలో ఒక రోడ్డు పనికి శంకుస్థాపనా ఫలకం అది. కార్పొరేషన్ కార్యక్రమం అంటే ప్రభుత్వ కార్యక్రమం క్రిందనే లెక్క. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ప్రొటోకాల్ నిబంధనలు పాటించడం అధికారుల కర్తవ్యం. ప్రొటోకాల్ ప్రకారం నగర పరిధిలోకి వచ్చే ఎమ్మెల్యేలు, ఎమ్మెలు, మంత్రుల పేర్లు విధిగా శిలాఫలకంలో వ్రాయాలి. వారు ఆ కార్యక్రమాలకు హాజరైనా కాకపోయినా పేర్లు మాత్రం వుండి తీరాలి. అది ప్రభుత్వ నియమం. కానీ నెల్లూరులో ఈ నిర్ణయం పాటించే వారెవరూ లేరు. ఇటు జిల్లా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ పేరు గానీ; అటు కేంద్రమంత్రి పనబాక లక్ష్మి పేరు కానీ కార్పొరేషన్ కార్యక్రమాల శిలాఫలకాలలో కన్పించడం లేదు.



అయితే ఒక పేరు మాత్రం విధిగా వుండి తీరుతున్నది. అది – నందిమండలం భానుశ్రీ పేరు. ఆమె తతిమా అందరి వలెనే ఒక సాధారణ కార్పొరేటర్ మాత్రమే. కానీ, నగరం మొత్తం మీద



ఎక్కడ ఏ కార్పొరేషన్ కార్యక్రమం జరిగినా ఆమె పేరు లేకుండా శిలాఫలకం సిద్ధం కాదు. 27 డివిజన్‌లో జరిగే సభకు, 33 డివిజన్ కార్పొరేటర్ పేరు ఎందుకు వ్రాయవలసి వచ్చిందో అడిగే ధైర్యం మరే కార్పొరేటర్‌కూ లేదు. అది ఎమ్మెల్యే గారి ఆజ్ఞ. అధికారికంగా పులిమి శైలజ మేయర్ అయినా, ఆయన దృష్టిలో మాత్రం భానుశ్రీయే మేయర్ కాబట్టి, అధికారులూ నిస్పిగ్గుగా ఈ తప్పుడు పని చేస్తున్నారు.

ఇందుకు అధికారులను నిందించి ఫలితం లేదు. నిజానికి ప్రొటోకాల్ నిబంధనలను పాటించవలసిన బాధ్యత వుండేది మేయర్ మీదనే. ఏ సభకు ఎవరు అతిథులో నిర్ణయించవలసింది; ఎవరెవరి పేర్లు శిలాఫలకాల పైనా చెక్కాలో నిర్దేశించవలసింది మేయర్ తప్ప అధికారులు కాదు. కానీ శైలజ గారు ఎందువల్లనో తన బాధ్యతను తాను సక్రమంగా నిర్వహించలేక పోతున్నారు. ప్రజలందరికీ తెలిసి, బహిరంగంగా జరిగే సభల విషయంలోనే ఆమె ఇంత వుదాసీనంగా వుండిపోతే, ఇక ఆఫీస్ లోపలకు మాత్రం పరిమితమైన అధికారిక బాధ్యతల నిర్వహణలో తన స్వయం ప్రతిపత్తిని, స్వేచ్ఛను ఎంతవరకు ఉపయోగపెట్టుకోగలరో అర్థం చేసుకోవచ్చు.

ఇది మంచి సాంప్రదాయం కాదు. ఎమ్మెల్యే గారికి స్వంత ఇష్టాఇష్టాలు వుండడంలో తప్పు లేదు. కానీ వాటిని అధికారిక కార్యక్రమాలపై రుద్దడం మాత్రం సమంజసం కాదు. మేయర్ శైలజ గారు తన పదవి గౌరవం కాపాడడం కోసమైనా ఇటువంటి ప్రొటోకాల్ వ్యవహారాలలోనైనా స్వయం ప్రతిపత్తితో వ్యవహరించగలిగితే బాగుంటుంది.

గొల్లపల్లి వారి లంచావతారం!

ఎంతో అధ్యయనం, ఎంతో పరిశీలన, ఎంతో ప్రయాస తర్వాత రూపొందించిన మాక్స్ చట్టానికి ఒక్క కలం పోటుతో తూట్లు పొడిచింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ చట్టం క్రింద స్వయం ప్రతిపత్తితో నడుస్తూ వుండిన ఎనిమిది డెయిరీలనూ తిరిగి తన ఆధీనంలోకి తీసుకున్నది. రాష్ట్రంలో క్షీర విప్లవాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏమిటి అన్నది ప్రశ్న.

పశువుల మంత్రి సూర్యారావుకు చిల్లర దండకంలో గొప్ప పేరు వుంది. డెయిరీ పాలక వర్గాల నుంచి ఆయన పెద్ద మొత్తంలో ముడుపులు కోరారట. దీనికి ఎవరూ ముందుకు రాకపోవడంతో పాలక వర్గాలన్నింటినీ రద్దు చేశారు.

ప్రయివేటు డెయిరీల పోటీని తట్టుకోలేక సహకార రంగంలోని డెయిరీలన్నీ దివాలా తీసే స్థితికి చేరుకోవడంతో ఇటు రాష్ట్ర ప్రభుత్వము, అటు కేంద్ర ప్రభుత్వము కూడా పరిస్థితి దక్కదిర్చడానికి ఎంతో ప్రయాస పడ్డాయి. సహకార రంగంలో అధికారుల ప్రమేయం ఎక్కువ కావడం; రైతుల మాటకు కనీసపాటి విలువ లేక పోవడం; పాలక వర్గాలు నామమాత్రం కావడం; ఏ నిర్ణయం తీసుకోవాలన్నా రాజధాని నుంచి అనుమతి వచ్చే వరకు ఎదురు చూడవలసి రావడం వంటి కారణాల వల్లనే డెయిరీలు దెబ్బ తింటున్నాయని అప్పట్లో చేసిన పరిశీలన వల్ల నిర్ధారణ అయ్యింది. దానికి పరిష్కార మార్గంగా మాక్స్ చట్టం ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం ఏ డెయిరీకి ఆ డెయిరీ స్వయం ప్రతిపత్తి కల్గి వుంటుంది. డెయిరీ నిర్వహణలో కానీ, నిర్ణయాలలో కానీ అధికారుల పాత్ర పరిమితం అవుతుంది. ఎన్నికైన పాలక వర్గాల ద్వారా రైతులే డెయిరీలను నిర్వహించుకోవాలి. సంస్థ తమ స్వంతం అన్న భావన వారిలో కలుగ చేయడం వల్ల నిర్వహణ మెరుగు పడుతుంది అని అంచనా వేశాయి అప్పటి ప్రభుత్వాలు. ఆ అంచనా నిజం అయ్యింది కూడా. మాక్స్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత దాదాపుగా అన్ని డెయిరీలు నష్టాల ఊబిలో నుంచి బయటపడ్డాయి. కొన్ని డెయిరీలు ప్రయివేటు కంపెనీలకు ధీటుగా నిలవగలగడమే కాదు, అవి మూతపడి పోయే పరిస్థితి తెచ్చాయి. విశాఖపట్నం డెయిరీ అయితే గుజరాత్ అమూల్ వలె అభివృద్ధిలో సంచలనం సృష్టించింది. పాల అమ్మకాల వల్ల వచ్చే లాభాలను రైతులకు పంచి పెట్టడంతో పాటు, పాల సేకరణ ఎక్కువగా వుండే గ్రామాలలో ప్రాథమిక సౌకర్యాలకు నిధులు సమకూర్చే స్థాయికి చేరుకున్నది.

ఇంత అభివృద్ధి సాధించిన డెయిరీలను అభినందించవలసిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని దెబ్బ తీసేలా నిర్ణయం ఎందుకు తీసుకున్నాదన్నది అర్థం కాని ప్రశ్న. మాక్స్ చట్టం బోలికి వెళ్లవద్దని కేంద్ర పాడి పరిశ్రమ కార్యదర్శి సలహా ఇచ్చాడట. ఈ నిర్ణయం పట్ల కేంద్ర ప్రభుత్వం కూడా అసంతృప్తితో వున్నదని చెప్తున్నారు. కానీ మన పశువుల మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాత్రం ససేమిరా విన్పించుకోలేదు. డెయిరీ పాలక వర్గాలను రద్దు చేయాలని; వాటన్నిటినీ తిరిగి సహకారరంగ పరిధిలోకి తీసుకరావాలని ఒత్తిడి తెచ్చి మరీ ముఖ్యమంత్రిని ఒప్పించారు. మంత్రి గారు అంత పట్టుదల పట్టడానికి కారణం ఏమిటి అన్నది ప్రశ్న.

సూర్యారావుకు చిల్లర దండకంలో గొప్ప పేరు వుంది. మంత్రి కాగానే వెటర్నరీ శాఖలోని సిబ్బంది బదలీలు వేల సంఖ్యలో చేశారాయన. ఆ బదలీలకు రెండు మూడు వేలు కూడా లంచాల క్రింద తీసుకున్నట్లు అప్పట్లో అలజడి రేగింది. ముఖ్యమంత్రి దృష్టికి కూడా వెళ్లింది ఆ విషయం. షరామామూలు పెద్ద ఎత్తున వార్తలు వ్రాశాయి. అయినా తనకు ఏమీ జరగక పోవడంతో ఆయన లంచాల పిచ్చి ఎక్కువైందని చెప్తున్నారు. అందులో భాగంగా డెయిరీ పాలక వర్గాల నుంచి ఆయన పెద్ద మొత్తంలో ముడుపులు కోరాడట. అందుకు వారు ముందుకు రాలేదు. తమ సంస్థల నిర్వహణలో తమకు స్వంత లాభం అంటూ ఏమీ లేదని; ప్రతిదీ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని; అందువల్ల తాము ఎటువంటి లంచాలూ ఇవ్వలేమని ఖరాఖండిగా తేల్చి

కారువ ఐవ పేజీలో

ఈ సర్వీసు ఎవరిపైనో?



నూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ

ప్రధానికి ఆ హక్కెక్కడిది?

భారతదేశ ప్రధానమంత్రి తొలి కర్తవ్యం, భారతదేశ సార్వభౌమత్వాన్ని పదిలంగా కాపాడడం. సార్వభౌమత్వం అనే పదానికి విస్తృత నిర్వచనం వుంది. మన భూభాగాన్ని ఇతరులు ఆక్రమించుకోకుండా కాపాడుకోవడంతో పాటు, మన పాలనా వ్యవహారాలను, మన ప్రభుత్వ విధానాలను మనమే నిర్ణయించుకునే స్వేచ్ఛ పరిరక్షించుకోవడం కూడా సార్వభౌమత్వం క్రిందకే వస్తుంది. ఈ పవిత్ర కర్తవ్య నిర్వహణలో మన ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎంతవరకు సఫలీకృతుడు అవుతున్నాడు అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతున్న దిప్పుడు. యాభై ఐదేళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ ప్రధానమంత్రి కూడా ఇటువంటి ప్రశ్నను ఎదుర్కోలేదు. అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం, నియంతృత్వ పోకడలు వంటి లోపాలతో వేలెత్తి చూపించుకున్న ప్రధానులున్నారు కానీ; దేశ సార్వభౌమత్వాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు అనే నిందను, శంకను రేకెత్తించిన వారు లేరు. ఆ పొరపాటు మన్మోహన్‌సింగ్ విషయంలో జరుగుతున్నదిప్పుడు.

వ్యక్తిగా, నేతగా, పాలకుడిగా మన్మోహన్‌సింగ్ మహోన్నత వ్యక్తిత్వం కల్గిన వాడు అనడంలో రెండు అభిప్రాయాలు లేవు. నిప్పు వంటి నిజాయితీకే కాదు, సందేహించడానికి వీలులేని దేశభక్తి పరుడాయన. కానీ, దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించాలన్న తపనలో, అందుకు అమెరికా వంటి అగ్రరాజ్యాలతో స్నేహితం తప్పనిసరి అన్న భావనలో మన్మోహన్‌సింగ్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు భారతీయుల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా భంగపరుస్తున్నాయి. దేశ సార్వభౌమత్వాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. నిష్టూరంగా కన్పించినా ఇది నిజం.

ఇరాక్ వలెనే ఇరాన్‌పై కూడా అణ్వాయుధాల పేరుతో ఒత్తిడి తెచ్చి, ఆ దేశాన్ని అణిచివేయాలన్నది అమెరికా కుతంత్రం. పెట్రోల్ సంపద కల్గిన ఏ ముస్లిం దేశమూ స్వతంత్రంగా వ్యవహరించడం వారికి ఇష్టం లేదు. తమ చెప్పు క్రింద తేలు వలె అణిగిమణిగి వుండని దేశాలన్నిటినీ తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్నది అమెరికా పన్నాగం. అందుకు వారు ఎంచుకున్న మార్గం అణ్వాయుధాలు. ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ దగ్గర ప్రమాదకర మారణాయుధాలున్నాయని ప్రపంచాన్ని మభ్యపెట్టి, ఇరాక్‌ను తన వశం చేసుకున్నది అమెరికా. ఇప్పుడా ఎత్తు ఇరాన్‌పై వేస్తున్నది. ఇరాన్ అణ్వాయుధ పరిశోధనపై ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి పర్యవేక్షణ వుండాలని అమెరికా చేసిన ప్రతిపాదనలోని కుశ్చితం అదే. ఆ మాయలో భారత దేశం పడకూడదని; నైతిక మద్దతు అలీన దేశాలకు ఇచ్చి, నాయకత్వం వహించి అమెరికా ఎత్తుగడలను ఎదుర్కోవాలని తృతీయ ప్రపంచ దేశాలన్నీ ఘోషించాయి. స్వదేశంలో వామపక్షాలతో సహా పలు రాజకీయ పక్షాలు, కాంగ్రెస్‌లోని ఒక బలీయ వర్గం కూడా అదే కోరింది. కానీ మన్మోహన్‌సింగ్ ఈ విజ్ఞప్తులను లెక్క చేయకుండా అమెరికా చెప్పినట్లు ఓటు వేశాడు.

జమీన్‌రైతు

ఈ నిర్ణయం భారతదేశ ప్రయోజనాలను, విదేశాంగ నీతికి అనుగుణంగా తీసుకుని వుంటే తప్పు పట్టలేము. ఇరుగు పొరుగు రాజ్యాలలో అణ్వాయుధాలు వుండడం మనకు క్షేమం కాదు కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నామని బలహీనమైన వాదన చేస్తున్నాడు ప్రధాని. అదే నిజమైతే ఇరాన్ ప్రక్కనే వున్న ఇజ్రాయెల్‌ను కూడా అణ్వాయుధాలు వదులుకోమని చెప్పాలి. కాని ఇజ్రాయెల్, అమెరికా మిత్ర దేశం కాబట్టి, ఆ మాట ఎవరూ అడగలేని పరిస్థితి. తాము చెప్పినట్లు ఓటు చేయకుంటే మర్యాద దక్కదు అన్నట్లు మన దేశంలోని అమెరికా రాయబారి మల్‌ఫోర్డ్ బెదరింపు ప్రకటన చేయడం ఇక్కడ గమనార్హం. దాని అర్థం ప్రధానమంత్రిలోని బలహీనత కనిపెట్టిన అమెరికా, ఆయన్ను భయపెట్టి మరీ తమ దారికి తెచ్చుకున్నది అని భావించడంలో తప్పు కన్పించడం లేదు. సిరియాలో మన ఆయిల్ కంపెనీలు ఒక పెట్రోల్ బావిని కొనుగోలు చేయడం పట్ల కూడా అమెరికా ఇదే బెదరింపు ధోరణి అనుసరిస్తున్నది. ఆ బావి ఒక కెనడా కంపెనీకి చెందింది. కెనడా – అమెరికా కూటమిలో భాగం. కెనడా కంపెనీ ఇంతకాలం సిరియాలో పెట్రోల్ బావి నిర్వహిస్తే తప్పు లేదు కానీ, ఆ దేశంలో భారతదేశం మాత్రం పెట్రోల్ వ్యాపారం చేయరాదని హెచ్చరించడంలో అమెరికా వుద్దేశాలు స్పష్టం. అరబ్ దేశాల పెట్రోల్ సంపదపైన తనకు మాత్రమే పట్టు వుండాలన్న కుట్రతో వ్యవహరిస్తున్నారు వారు.

మన ఆత్మగౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తూ అమెరికా తెస్తున్న ఒత్తిళ్లకు లొంగిపోవడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఇంత కీలక అంశాలపై పార్లమెంటులో చర్చ జరపకుండా, ఇతర రాజకీయ పక్షాల అభిప్రాయాలు కోరకుండా, ప్రజల మనోభావాలు పట్టించుకోకుండా తనకు తానుగా నిర్ణయాలు తీసుకునే హక్కు ప్రధానమంత్రికి ఎక్కడిది? ఎవరిచ్చారు? భారతదేశాన్ని ఆర్థికంగా వృద్ధి చేయాలన్న ఆయన ఆకాంక్ష మంచిదే కానీ, అందుకు జాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టడం మాత్రం అంగీకారం కాదు. సార్వభౌమత్వం లేని సంపద వ్యర్థం. దాని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడడం సంగతి అటుంచండి, మరొకసారి బానిస బ్రతుకు దాపురించే ప్రమాదం వుంది. మన్మోహన్‌సింగ్ అవలంభిస్తున్న ఈ తప్పుడు వైఖరిని తీవ్రంగా ఖండించడం, నివారించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

జమీన్‌రైతు

10-2-1956

పేజీలు: 12 వెల:0-2-0

నెల్లూరు ముచ్చట్లు

32 వాతల కేసు

మూలపేట బడి నర్సారెడ్డి మనవరాలు, 7 సంవత్సరాల వయస్సు గల వరూధిని అనే అమ్మాయికి 32 వాతలు వేయబడిన సందర్భంలో, నర్సారెడ్డి కోడలు శేషమ్మ గారిని పోలీసు 4వ తేది అరెస్టు జేసి, ఆమె గర్భంతో వుందని, డాక్టర్ పి.రామచంద్రారెడ్డి గారి చికిత్సలో వున్నదనే కారణంతో పోలీసు జామీను మీద విడుదల చేశారట.

సిఫారసుల ఒత్తిడికి పోలీసు యింతవరకైనా ధైర్యంగా నిలువగలిగినందుకు ధన్యవాదాలు.

కాటన్ మార్కెట్ అరెస్టులు

పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు సత్యనారాయణ మున్నగు బృందం, ప్రముఖ రత్నం అండ్ కంపెనీ వారి మీద సంతపేట బొగ్గులవీధి 312 నెం. యింటిపై 7తేది రాత్రి దాడిచేసి రూ.509ల డబ్బుతో కూడా వంకేటి వెంకటరత్నం, ప.వీరాస్వామి, రే.కృష్ణస్వామి, యింగిటి కరుణాకరరావు, పటాల గోవిందు, తాళ్లపాక రామకృష్ణయ్య గార్లను అరెస్టు జేశారట. చీట్లాట, కాటన్ మార్కెటు జూదం రెండూ మిశ్రమంగా వున్నట్లున్నది.

రంగనాయకులపేటలో మూడు దినాల సంపాద్యము రూ.7లు కాటన్ మార్కెటుకు సమర్పించిన ఒక వీటీని క్షుధార్తుడైన భర్త కత్తిపోట్లకు గురిచేశాడని కూడా వదంతులున్నవి. ఇట్లా ఎన్ని

50 ఏళ్ల క్రితం

జరుగుతున్నవో ఈ కాటన్ జూదపు మహాత్మ్యం వల్ల?

ఇదివరకు ఉత్తరాదిన వున్న ఈ వ్యాధి నేడు నెల్లూరులో చండప్రచండంగా విజృంభించియున్నది. ఆడవాళ్లు, మగవాళ్లు, పిల్లలు, గోష్ఠాస్త్రీలు, అధికారులు అందరికీ ఈ వ్యాధి తీవ్రంగా సోకి బాధిస్తున్నది. ఈ విషయంలో అధికారులు, అనధికారులు అందరూ అభిమానం చూపి సహకరిస్తే కాని, లేకపోతే ఈ అంటువ్యాధి

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు

రిటైర్‌మెంట్‌కు వచ్చిన అధికార పార్టీ నేతలకు వలస కేంద్రాలుగా రాజ్‌భవన్లు తయారయ్యాయి. గవర్నర్ల డాబు, దర్పం కోసం ప్రజల డబ్బు వందలాది కోట్లు బూడిదలో పోసిన పన్నీరును చేస్తున్నారు. సుప్రీంకోర్టులో చీవాట్లు తిని రాజీనామా చేసిన బీహార్ గవర్నర్ బూటాసింగ్ తీసుకొన్న పనికిమాలిన నిర్ణయం మూలంగా ఆ రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగమయ్యింది. గవర్నర్ నిర్ణయం వెనుక కాంగ్రెస్ పార్టీ హస్తముంది. గవర్నర్ పదవిలో కూర్చొని ఇప్పటి వరకు తీసుకొన్న ప్రజారంజక నిర్ణయాలేవీ లేవు. గవర్నర్ విధులు రాష్ట్రాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్వహిస్తారు. వందల కోట్ల ప్రజాధనం పొదుపుకు గవర్నర్ గిరీలను రద్దు చేయడం ఉత్తమం.

బుచ్చిరెడ్డిపాళెం *ఎన్.శ్రీధర్*

అమెరికాకు దాసోహం

నెహ్రూ సారథ్యం వహించిన అలీన వుద్యమం ద్వారా భారతదేశం తృతీయ ప్రపంచ దేశాలకు గతంలో ఆదర్శంగా నిలిచింది. అటువంటి వున్నత విదేశాంగ విధానాలను రూపకల్పన చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అమెరికాకు దాసోహమనడం సిగ్గుచేటు. ఇరాన్ అణు పరిశోధనలకు వ్యతిరేకంగా అమెరికా ప్రవేశ పెట్టిన తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలో ఓటు వేయడం ద్వారా భారత్ చేయకూడని తప్పు చేసింది. దీనికి కారణం బలహీన ప్రధాని. మన్మోహన్‌సింగ్ మంచి ఆర్థికవేత్త కావచ్చు. రాజకీయవేత్త కారని ప్రపంచానికి ఈ నిర్ణయం మూలంగా చాటినట్లయ్యింది.

నెల్లూరు *షేక్ అహ్మద్*

దుర్మార్గులు ఎక్కువయ్యారు

సమాజంలో ఇటీవల హత్యలు, మానభంగాలు, యాసిడ్ దాడులు ఎక్కువయ్యాయి. ఇవేవో సాహసకృత్యాలు మాదిరి తోస్తున్నాయి. నేరగాళ్లు ధనబలం, రాజకీయ అండదండలతో తప్పించుకొంటున్నారు. హత్యలకు కారకులైన నేరస్తులను పట్టుకోలేక పోతున్నారు. కొన్ని కేసుల్లో అసలు హంతకులను కనుగొన్నా వదలి పెట్టి అనామకులకు శిక్షలు విధిస్తున్నారు. హంతకులను ప్రస్తుతమున్న చట్టాలు భయపెట్ట లేకుండా పోతున్నాయి. ఇస్లామిక్ దేశాలలో మాదిరి బహిరంగ శిక్షలు అమలు పరిస్తే తప్ప మన దేశంలో నేరాలు తగ్గేట్లు లేవు.

చెన్నై ఎన్.రామ్మోహన్‌రెడ్డి

జనవాణి

ప్లీనరీ ప్రతిష్టాత్మకం

హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు ఆ పార్టీ ప్రతిష్టను మరింత పెంచాయి. పరస్పర హుందాతనం, గౌరవం, సేవాభావంతో పార్టీ నేతలు మసలిన తీరు, అతిరథ మహారథులైన నాయకుల ఉపన్యాసాలు ప్రజలను పులకింప జేశాయి. ప్లీనరీలో హంగు, ఆర్భాటాలు కానరాలేదు. పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పొగడ్తలు వద్దని సూటిగా నేతలకు సలహా యిచ్చారు. పార్టీ భావి తరం నేత రాహుల్‌గాంధీ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి యువతరం పనిచేయాలన్నారు. జాతీయ జెండా నా మతం అని చాటిన పార్టీ అభిమతం, దేశంలోని భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకని చెప్పొచ్చు. మొత్తం మీద రాష్ట్రంలో ప్లీనరీ సమావేశాలు జరిగి పార్టీ బలాన్ని మరింత పెంచాయనవచ్చు.

కొదవలూరు డాక్టర్ కె.పెంచలయ్య

సంజీవరెడ్డి గారి రాక

వుపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు, సూళ్లూరుపేటలో విద్యుత్ ప్రసార ప్రారంభోత్సవం గావించుటకు 17తేది వస్తారని తెలుస్తున్నది. అధికార కార్యక్రమం ఇంకా రాలేదు.

కమ్యూనిస్టుల రాజీనామాలు

నెల్లూరు తాలూకా సభ్యులు పల్లిపాడు దువ్వూరు రమణారెడ్డి, పల్లిపాడు మస్తాన్, వి.నారాయణ, ఎన్.ఆంజనేయులు–

రావూరు తాలూకా సభ్యులు కుడికొండ కృష్ణయ్య, గంగారపు నారపరెడ్డి, సయ్యద్ బిరాన్‌సా, సయ్యద్ మిరాసా, ఇనగలూరు వెంకటయ్య, షేక్ జమార్‌సా, సయ్యద్ భాజా మొహిద్దీన్, చంద్రగిరి వెంకటయ్య, చెమిడ్డి పిచ్చిరాజు, సాలూరు రోశయ్య, కళ్యాణం గుస్నేశ్వరరావు, అమ్మినేని సుబ్బయ్య, ఎం.మల్లయ్య, మంతు శంకరరెడ్డి, ఎన్.పెంచలయ్య గారలు – జిల్లా కమ్యూనిస్టు పార్టీ పెద్దల నిరంకుశాన్ని గర్హిస్తూ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాలకు రాజీనామా పెట్టారు.

దీనిని బట్టే కమ్యూనిస్టు పార్టీ ఎంత

తరువ 10వ పేజీలో

ఎందుకీ దండగ మారి గవర్నర్లు

విద్యుత్ శాఖ అబందర

ఒక్క క్షణం విద్యుత్ సరఫరా ఆగిపోతే ప్రజా జీవితమే స్తంభించి పోయే ఈ దినాల్లో కొన్ని వర్గాలకు దీన్ని ఉచితంగా యిస్తున్నాయి. అయినా వారు తృప్తిపడక పోగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. విద్యుత్ సరఫరా విషయంలోను, వినియోగదారులకు అందే బిల్లుల లోపాలను పత్రికలు పదేపదే ఎత్తి చూపిస్తున్నా 'యెనుబోతు మీద వాన కురిసినట్లు' ఈ శాఖాధికారులు ప్రవర్తిస్తున్నారంటే వినియోగదారుల్లోని మెత్తదనమే ముఖ్య కారణం. ఈ యేడాది విద్యుత్ ఉత్పాదన బాగున్నా ఇప్పటి నుంచే విద్యుత్ కోతకు నాంది పల్కడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమనాలి. చిల్లకూరు ప్రాంతంలో తరచూ విద్యుత్ కోత విధిస్తున్నారు. జిల్లాలో విద్యుత్ శాఖ వ్యవహారం అబందరగా తయారయ్యింది. దీన్ని సరిదిద్దను వున్నతాధికారులు ప్రయత్నించాలి.

చెన్నై ఎన్.రామచంద్రారెడ్డి

అన్యాక్రాంత పర్వం

జనవరి 20తేది 'జమీన్‌రైతు' పత్రికలో అల్లా నీ భూములెక్కడ?, భగవాన్ నీ ఆస్తులు అన్యాక్రాంతం శీర్షికలతో వచ్చిన వార్తలు చదివాక బాధ కల్గింది. దేవుడా నీవే మాకు దిక్కు అనేందుకన్నా దేవుడా నీకు నీవే దిక్కు అనాల్సి వస్తుంది. ఏదో వారి పాపాన వారే పోతారులే అనే వేదాంత ధోరణి కాకుండా ఈ అన్యాక్రాంతాలకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన శిక్ష విధించి అన్యాక్రాంతాలు పునరావృతం

తరువ 10వ పేజీలో

SONY Xplod MP3 with 2 YEARS WARRANTY
CAR ZONE
EXTRA FITTING SHOW ROOM
Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.
Ph: 5529991, 2309790, Cell: 94406 91303

నెల్లూరు సంగతులు

రొట్టెల పండుగకు సర్వం సిద్ధం

నెల్లూరు బారా షహీద్ దర్గా వద్ద ఈనెల 11, 12, 13 తేదీల్లో జరిగే రొట్టెల పండుగకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ రామయ్య స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పండుగకు ఏటా దేశ, విదేశాల నుంచి ఎంత తక్కువ అనుకొన్నా నాలుగు లక్షల మంది భక్తులు వస్తారు. హుండీ రూపంలో వచ్చిన ఆదాయం 30 లక్షల పైబడి డిపాజిట్ చేసి వున్నా కనీస సౌకర్యాల కల్పనకు అధికార యంత్రాంగం, పాలకులు చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు దారితీస్తుంది.

శాశ్వత సౌకర్యాలేవి?

లక్షలాది భక్తులు దర్గా వద్ద కాసేపు కూర్చొని సేద తీరను రేకుల షెడ్లు వేయించాలన్న ప్రతిపాదన గత ఐదేళ్లుగా కార్యరూపం ధరించలేదు. రొట్టెలు పట్టుకొనే మహిళలు స్నానం చేసి బట్టలు మార్చుకొనేందుకు స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించను మీనమేషాలు లెక్క పెడుతున్నారు. పేలపిండి రామార్పణంలా ఈ ఏడాది తాత్కాలిక ఏర్పాట్ల కోసం ఆరు లక్షలు ఖర్చు పెడుతున్నారు. మహిళలు రొట్టెలు పట్టుకొనే చెరువు వద్ద పిచ్చి మొక్కలు ఇంకా తీయలేదు. పరిసరాల ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతుంది. మైదానం చదును చేసే ప్రయత్నాలు చేసేట్లు కనపడడం లేదు.

తొరవ 11వ పేజీలో

పార్కింగ్ ఫీజు ఏ ఖాతాలోకి?

న్యాయం కోసం కోర్టులకు వెళ్తాం. జిల్లా కోర్టు ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ ఫీజు పేరిట జరుగుతున్న అవినీతి, అక్రమాన్ని వింటుంటే ఆశ్చర్యపోవాల్సి వస్తుంది. జిల్లా కోర్టు ప్రాంగణంలో పార్కింగ్ చేసే వివిధ వాహనాల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు చేసే అధికారం ఎవరు ఎవరికి కట్టబెట్టారో అర్థం కావడం లేదు. ఇక్కడి పార్కింగ్ పాట 80వేల రూపాయలకు తెగిందట. కోర్టు, రిజిస్ట్రార్ ఆఫీసులకు పని మీద వచ్చేవారు

జిల్లా కోర్టులో మతలబు

సైకిల్ స్టాండ్ వేస్తే రూపాయి, స్కూటర్‌కు రెండు రూపాయలు, ఆటోను మూడు రూపాయలు, కారుకు నాలుగు రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఈ 80వేల రూపాయలు ఎవరు తీసుకొంటున్నారన్న ధర్మ సందేహాలు పలువురు న్యాయవాదుల కున్నాయి. కోర్టు ప్రాంగణంలో క్యాంటీన్ పాట ఎక్కువ పెట్టడంతో అదీ మూత పడింది. బుక్‌స్టాల్, ఎస్‌టిడి బంకు, జెరాక్స్ సెంటర్ నిర్వహణకు పాటలు పెట్టి కొంత మొత్తాలు వసూలు చేశారట. ఈ పాటలన్నీ రహస్యంగా పెట్టడంపై విమర్శలకు దారి తీస్తుంది. న్యాయం నాలుగు పాదాలపై నడవాల్సిన ప్రాంగణంలో ఈ అవినీతి అడుగులేమిటో?



ఎస్పీ బి.శివధర్‌రెడ్డి వీడ్కోలు సభలో ఆయనకు పూల గుత్తిని అందిస్తున్న జిల్లా జడ్జి ఎన్.ఆర్.ఎల్.నాగేశ్వరరావు

హారన్లరొద ఆపలేరా?

శబ్ద కాలుష్యానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవిచంద్ర స్వయంగా ఆదేశించినా పట్టించుకొనేవారు లేకుండా పోయారు. శబ్ద కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అమలు చేయాలని కలెక్టర్ పోలీసు, రవాణాశాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు జన నివాస ప్రాంతాల్లో శబ్ద కాలుష్యం లేకుండా చేయాలి. ఈ సమయంలో బాణా సంచా కాల్చడం, లౌడ్ స్పీకర్లను వాడడం, ఎయిర్ హారన్లు మోగించడం నిషిద్ధం. వాహనాల హారన్ల మోత 75 డెసిబుల్స్ స్థాయికి మించకుండా చూడాలి. చివరికి ప్రార్థనాలయాల్లో సైతం రాత్రి 10 గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు లౌడ్ స్పీకర్లు వుపయోగించరాదు. ఈ విషయమై ఆయా మత పెద్దల సమావేశాలు జరపమని సుప్రీంకోర్టు ఆదేశం. కాని శబ్ద కాలుష్యాన్ని నియంత్రించే చర్యలే మొదలు కాలేదు. నగరంలోని జన నివాస ప్రాంతాల్లో వెల్డింగ్ షాపులు, ఆటో, స్కూటర్ వర్క్‌షాపులున్నాయి. పగలు, రాత్రి వీటి వల్ల శబ్ద కాలుష్యం తప్పడం లేదు. నగరంలో తిరుగుతున్న సిటీ బస్సులు పెద్ద శబ్దం వచ్చే హారన్లు వాడుతున్నా పట్టించుకొనే వారు లేరు. సెంట్రల్ జైలు ప్రాంతంలో జన వాసాల మధ్య ప్లాస్టిక్ పైపుల తయారీ కేంద్రమున్నా. దీనివల్ల మూలాపేట ప్రాంతీయులకు రాత్రివేళల్లో ఊపిరాడడం కష్టంగా వున్నా అడిగేవారు లేరు. గత మాసం రోజులుగా కోవూరు షుగర్ ఫ్యాక్టరీ నుంచి నగరమంతా బూడిద పడుతున్నా ఆపేవారు లేరు. పోలీసు, రవాణా, కాలుష్య మండలి అధికారులు నెలనెలా మామూళ్లు తీసుకొని శబ్ద, వాతావరణ కాలుష్యాన్ని కొనసాగేట్లు చేస్తున్నారు.

సిటీ సర్వీసుల బరితెగింపు

శ్రీకృష్ణదేవరాయ జయంతి సభ

నెల్లూరు వర్ధమాన సమాజం నేతృత్వంలో 21తేది టౌన్‌హాల్‌లో శ్రీకృష్ణ దేవరాయ జయంతి సభ జరుగుతుంది. సభకు సీనియర్ న్యాయవాది పి.వి. రమణారెడ్డి అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ ఉప్పల వరలక్ష్మి ఆముక్త మాల్యాదా సౌందర్యాన్ని వివరించి సభా పోషకులు పూనూరు పోలారెడ్డి చేతుల మీదుగా సన్మానాన్ని స్వీకరిస్తారని సమాజం కార్యదర్శి పొన్నాల రామసుబ్బారెడ్డి చెప్పారు.

ఎస్పీ గారు మరీ మెతక

జిల్లా ఎస్పీ బి.శివధర్‌రెడ్డిని గుంటూరు ఎస్పీగా బదలీ చేస్తూ 3తేది ఉత్తర్వులు వెలువడ్డాయి. నెల్లూరు ఎస్పీగా హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా పనిచేస్తుండిన ఎవి.సూర్యనారాయణ రావును నియమించారు. శివధర్‌రెడ్డి ఒకటిన్నర సంవత్సరం పాటు నెల్లూరు ఎస్పీగా పనిచేశారు. శివధర్‌రెడ్డిలో పోలీసు కాఠిన్యం తక్కువ. సిబ్బంది పట్ల మెతక వైఖరి అవలంభించడం మూలంగా ఆయన పనిచేసిన కాలంలో నేరాల సంఖ్య బాగా పెరిగింది. కానిస్టేబుళ్ల మొదలు డిఎస్పీ వరకు విపరీతంగా

సిబ్బంది అవినీతి బాట

లంచాలు వసూలు చేసుకొంటుండినా, ఇద్దరు ఎస్‌ఐలు ఎసిబి చేతికి చిక్కినా ఆయన ఉదాసీన వైఖరి ప్రదర్శించడం విమర్శలు పాలయ్యింది. పాత ఎస్పీలు శ్రీనివాసరెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి తరహా ప్రజా విజ్ఞప్తుల పరిష్కారానికి శివధర్‌రెడ్డి పెద్ద శ్రద్ధ చూపే వారు కాదు. బంగ్లాలో నిత్యం వుంటూ ఆయన వ్యాపకాల్లో మునిగితేలేవారు. మార్కెట్ నాగేశ్వరరావుపై రౌడీషీట్ తొలగింపు విషయమై నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ఎస్పీ మధ్య పెద్ద రగడ జరిగింది. వివేకానందరెడ్డి, ఎస్పీ బదలీకి పెద్ద ప్రయత్నం చేసినా శివధర్‌రెడ్డి, హోంమంత్రి జానారెడ్డికి బంధువు కావడంతో

తొరవ 11వ పేజీలో

నెల్లూరు చేరిన విధి వంచితులు

తల్లి, సోదరుని అస్థి పంజరాలతో నాలుగు నెలల పాటు సహజీవనం చేసి రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన కేసులో విధి వంచితులైన పిల్లలు అరుణ్, ప్రియలను 6తేది నెల్లూరు వచ్చారు. వీరిని పోలీసులు తిరుపతి రుయా ఆస్పత్రి నుంచి తీసుకొచ్చి కొత్తూరు వద్దనున్న అనాథాశ్రమంలో చేర్చారు. ఈ ఆశ్రమం నిర్వాహకులు వీరిని ఇక్కడికి సమీపంలోని కాన్వెంట్‌కు పంపుతున్నారు. అరుణ్, ప్రియలు వారి బంధువుల వద్దకు వెళ్లను

నగల సంగతేమిటి?

నిరాకరించడం, బంధువులు వాళ్లను తీసుకెళ్లను ముందుకు రాకపోవడంతో పోలీసులపైనే వీరి భారం పడింది. వీరికి సంబంధించి బ్యాంకులో వున్న లక్ష రూపాయల నగదు పిల్లల పేర బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఉన్న ఆస్తి కూడా వీరి పేర రిజిస్టర్ చేయించారు. ఇంట్లో అస్థిపంజరాలతో పాటు పెద్ద మొత్తంలో నగలు కూడా ఉండినాయి. కానీ వీటి వివరాలేవీ పోలీసులు బయట పెట్టలేదు. ఈ పాపం ఊరికే పోదనుకోండి. పాపం ప్రియ నడుము నరాలు ఇంకా బలహీనంగా వుండడంతో ఎక్కువ దూరం నడవలేక పోతుంది. ఈ పిల్లలను చేర్చుకోను నగరంలోని పెద్ద స్కూళ్లు నిరాకరించడం బాధాకరం.

పంచమ వర్ధంతి - బాష్పాంజలి



శ్రీమతి అక్కరాజు లక్ష్మి

జననం 10-03-1936 మరణం 14-02-2001

భర్త

A.T.SRINIVASA RAO

(Rtd HOD, VRC, NELLORE)

కుమారుడు

A.V. RAMANA

Sr. Executive Engineer

12, Anderson House, Mb.P.T.O.Q.,

Dockyard Road, Mazagaon(E), Mumbai - 400 010.

Ph: 56566952, 9821335619

ఎన్‌కౌంటర్ హతుల్లో నెల్లూరీయుడు

5తేది నల్లమల అడవుల్లో జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో నెల్లూరు జిల్లా యువకుడు కోటేశ్వరరావు మృతి చెందాడు. కోటేశ్వరరావు ఇటీవల పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించిన రియాజ్ అనుచరుడు. ఈయన స్వగ్రామం ఓజిలి మండలం ఆర్మేనిపాడు. కావలి జవహర్ భారతిలో చదివే సమయంలో రాడికల్ యువజన సంఘం పట్ల ఆకర్షితుడై నక్సల్‌బరీ వుద్యమంలోకి వెళ్లిపోయాడు. రాపూరు, దక్కిలి, వెంకటగిరి ప్రాంతాల్లో సంచరించే పెంచలకోన దళంలో పనిచేశాడు. చాలా కాలం నెల్లూరు జాకీర్‌హుస్సేన్ నగర్‌లో అజ్ఞాతంలో వున్నట్లు పోలీసు విచారణలో తేలింది. 1998లో గుల్బార్గాలో ఒక కేసు విషయంలో అరెస్ట్ చేయగా తల్లితండ్రులు బెయిల్‌పై ఇంటికి తీసుకొచ్చినా వుండకుండా మళ్లీ అడవులకు వెళ్లిపోయాడు. వారం రోజుల క్రిందట కూడా కోటేశ్వరరావు నెల్లూరు వచ్చి ప్రజా సంఘాల నాయకులతో మాట్లాడి వెళ్లినట్లు తెలిసింది. గుం

కీలక మావోయిస్టులలో జిల్లా వాసులు

టూరులో ఇతన్ని అరెస్ట్ చేసి ఎన్‌కౌంటర్ చేశారు. దక్కిలి తెలుగుదేశం నాయకుడు దండోలు రమణారెడ్డి హత్య కేసులో కోటేశ్వరరావు ప్రమేయమున్నట్లు పోలీసుల కథనం. కోటేశ్వరరావు మృతదేహాన్ని 7తేది ఆర్మేనిపాడు తీసుకొచ్చి దహనం చేశారు.

రామకృష్ణ పరమహంస జయంతి

నెల్లూరు వర్ధమాన సమాజం నేతృత్వంలో రామకృష్ణ పరమహంస 107వ జయంతి సభ 17తేది జరుగుతుంది. సభకు డాక్టర్ ఎం.మోహన్‌రాజు అధ్యక్షత వహిస్తారు. విఆర్ కాలేజి ఆంధ్ర శాఖ పూర్వాధ్యక్షులు మోపూరు వేణుగోపాలయ్య, శ్రీరామకృష్ణ పరమహంస జీవిత విశేషాలను గూర్చి మాట్లాడుతారు. సభా పోషకులు మలుచూరు ధర్మారెడ్డి వక్తను సన్మానిస్తారు. రామకృష్ణ పరమహంస అభిమానులను ఈ కార్యక్రమాలకు తరలి రమ్మంటున్నారు వర్ధమాన సమాజం అధ్యక్షులు అగస్త్యరెడ్డి వెంకురెడ్డి.

ఎవడీ రౌడీ లీడర్

సంగంలో కాంగ్రెస్ నాయకుడినని చెప్పుకొంటున్న ఓ రౌడీ షీటర్ కుళ్ళు తోక వంకర వలె తన బుద్ధిని ఏ మాత్రం మార్చుకోక నిత్యం అమాయకులను మోసం చేస్తున్నాడు. తనకు కోవూరు, ఆత్మకూరు, ఎమ్మెల్యేల వద్ద పరపతి వుందని చెప్పుకుంటూ భూములు, పట్టాలు, లోన్లు, పెన్షన్లు ఇప్పిస్తానంటూ అమాయక జనాల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఇతని మాటలు నమ్మి మోసపోయినవారు తిరిగి డబ్బులు అడిగితే ఇవ్వడం లేదు. మండలంలో త్వరలో సిజెఎఫ్ఎస్ భూముల పంపకం జరగనున్నందున ఇతడు ఒక్కొక్కరి నుంచి ఐదు వందలు మొదలు కొని వెయ్యి రూపాయల వరకు కొందరి వద్ద వసూలు చేశాడు. ఎస్ఎస్ఐడి కోడ్‌లో నమోదైన వారిని పూర్తిస్థాయి ఆఫ్ దిపూర్ నివేదికల ఆధారంగా అత్యంత పేదలను సంఘ బంధాల ద్వారా సమావేశాలను ఏర్పరచి వారి సమక్షంలో అందరి ఆమోదంతో అర్హులను ఎంపిక చేయాల్సి వుంది. కాని ఈ నిబంధనలతో పనిలేకుండా తను సూచించిన వారే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, భూమి పంపిణీ చేయాలని వెలుగు సిబ్బందిని ఈ రౌడీషీటర్ ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. అమాయకులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు వసూలు చేయడమే కాక, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్న ఈ అరాచకశక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులే అదుపు చేయాల్సి వుంది.

ఆదర్శ గ్రామాల్లో పోలంరెడ్డి!

సంగం మండలంలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఆదర్శ

తొరవ ఇవ పేజీలో

పక్షులపై వేటగాళ్ల వల

వివిధ దేశాల నుంచి వలస వచ్చే పక్షులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం పక్షుల పండుగ పేరుతో లక్షలాది రూపాయలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. నేలపట్టు పరిసర ప్రాంతాల్లోని ఆనేపూడి, అరిగొండం, ఆనేగొట్టం, కట్టువపల్లి, జంగాలపల్లి, మేలనలత్తూరు, శింగనలత్తూరు, కొత్తపల్లి గ్రామాల్లో విదేశీ పక్షులు ఆహారం కోసం సంచరిస్తుంటాయి. ఈ గ్రామాలలోని

రక్షణ కరవైన వలస విహంగాలు

కొంతమంది స్వార్థపరులు ఆ పక్షులను కాల్చడం, గుళికల మందు చేపల్లో కలిపి విష ప్రయోగం చేయడం, ఉచ్చులు వేసి పట్టుకొని వాటిని చంపి తింటుంటారు. విదేశీ పక్షులను ఎన్నో సంవత్సరాలుగా చంపుకు తినడం ఇక్కడ ఆనవాయితీగా వుంది. ప్రభుత్వాధికారులు ఈ పక్షులకు రక్షణ కల్పించలేక పోవడమేకాక వీటికిష్టమైన ఆహారాన్ని సమకూర్చిన దాఖలాలు కన్పించడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పక్షుల పండుగ జరపడమేమిటని

తొరవ 7వ పేజీలో



చిల్లకూరు మండలం పల్లమాల గ్రామంలో పక్కా గృహాలను ప్రారంభిస్తున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, ప్రక్కన గూడూరు ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావు, డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి తదితరులున్నారు.

డిప్యూటీ లంచాల్లో మేటి

కావలి డిప్యూటీ డిఇఓ అవినీతి మల్లునిగా మారిపోయారు. ఈయన కార్యాలయంలో ఏ పని కావాలన్నా ఒక్కో పనికి ఒక్కొక్క రేటు నిర్ణయించేశారు. డిప్యూటీ డిఇఓ కార్యాలయ పరిధిలో హెడ్‌మాస్టర్ల పిఆర్సి, అన్ఎయిడెడ్ కళాశాలల తనిఖీలు, సంవత్సరానికి ఒకసారి రికగ్నిజేషన్ రెన్యువల్, రిటైర్డ్ హెచ్ఎంల పెన్షన్ ఫారాలు పంపడం తదితర పనులు వుంటాయి. వీటిలో అన్ఎయిడెడ్ పాఠశాలల తనిఖీ పాఠశాల స్థాయిని బట్టి అందులో జరిగే అవకతవకలు, సౌకర్యాలను బట్టి ఒక రేటు వుంటుంది. అదేవిధంగా హెడ్‌మాస్టర్ల పిఆర్సి ఫారాల మీద ఈ అధికారి సంతకం కావాలి. అలా కావాలంటే ఒక్కొక్క హెచ్ఎం వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే. అంటే కావలి డివిజన్‌లోని 18 మండలాల్లో వున్న 115 మంది హెచ్ఎంల నుంచి డిప్యూటీ డిఇఓ గారు లక్షా పాతిక వేలు ఈ నెపంతో దండుకొన్నారనవచ్చు. ఈయనగారు పాఠశాల తనిఖీకి వస్తే ఐదు వందలు, ఇన్స్‌పెక్షన్ అంటే వెయ్యి రూపాయలు, నాన్‌వెజ్ భోజనం పెట్టాలి మరి. ఇవికాకుండా పాఠశాల తనిఖీకి జీబులో వచ్చాం, ఆయిల్‌కు 200 రూపాయలంటూ జీబు డ్రైవర్ పాఠశాల హెడ్‌మాస్టర్లను పీక్కు తింటున్నాడట. రిటైర్డ్ అయిన హెచ్ఎం పెన్షన్ ఫారాల మీద సంతకం అంటే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే. డబ్బులు పోతే పోయాయి పనన్నా అప్పుడే జరుగుతుందా అంటే అదీ లేదు. ఎందుకంటే ఈ అవినీతి మల్లునికి కావలి చాలదన్నట్లు నెల్లూరు డివిజన్ ఇన్‌ఛార్జి బాధ్యతలు కూడా అప్పజెప్పారు. ఈయనగారు, నెల్లూరు డివిజన్‌లో కూడా ఇదే రేట్లు నిర్ణయించి అవినీతికి పాల్పడుతున్నట్లు గబ్బుగా వుంది. నెల్లూరు డివిజన్‌లో అన్ఎయిడెడ్ కళాశాలలు ఎక్కువ. నెల్లూరు, కావలి కార్యాలయాల్లో ఆయన చేసే అవినీతి పనుల తాలూకు డబ్బులు వసూళ్లు చేసే ఇద్దరు బ్రోకర్లు నాగేంద్ర, వెంకటేశ్వర్లు. వీరు కార్యాలయానికి వచ్చిన అయ్యోర్ల దగ్గర కాగితాలు తీసుకోవడం, అధికారి చేత సంతకాలు పెట్టించి మామూళ్లు తీసుకొని వాటిని అందజేయడంలో బిజీగా వున్నారు. రామలింగం చిత్తూరుకు పోయినప్పటి నుంచి నెల్లూరుకు ఈయనే ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. చదువుల మంత్రి చెవులకు ఈ డిప్యూటీ డిఇఓ అవినీతి కథలు విన్పడలేదా?

కావలి విద్యాశాఖలో అవినీతి తిష్ట

తెలుగులో అవినీతి చీకట్లు

సంఘ బంధాలలో వుండే పొదుపు గ్రూపులకు రుణాలు ఇప్పిస్తూ మామూళ్లు దండుకుంటూ కావలి ప్రాంతంలోని వెలుగు సిసిలు వెలిగి పోతున్నారు. పొదుపు గ్రూపులను మూక్ష నుంచి తొలగించి బ్యాంకులలో అకౌంట్లను తెరచి గ్రామాన్ని యూనిట్‌గా చేసి సంఘ బంధాలను ఏర్పాటు చేసి వాటిలోని పొదుపు గ్రూపులకు వెలుగు సిసిలు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారు. అయితే సక్రమంగా పొదుపు చేసి ప్రజాస్వామ్యయుతంగా నడిచే గ్రూపులకు కాకుండా మామూళ్లు ఇస్తే సజావుగా లేని గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తున్నారు సిసిలు. పనితీరు బాగాలేని గ్రూపు పేరుతో రుణం తీసుకొని గ్రూపులోని సభ్యులకు పంచకుండా సిసిలే వాడుకుంటున్నా సాదృశ్యాలున్నాయి. ఒక్కో సిసి ఒక్కో గ్రూపుకు రుణం ఇప్పించినందుకు 200 నుంచి 500 రూపాయల వరకు మామూళ్లు వసూలు చేసుకొంటున్నారు. సిసి తన పరిధిలో 20 నుంచి 30 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయిస్తున్నారు. గతంలో వెలుగులో అవినీతి అనేదే కనపడేది కాదు. నిజాయితీగా వ్యవహరించేవారు. కాని నేడు అందరు ప్రభుత్వ వుద్యోగుల మాదిరి మామూళ్లు తీసుకోవడం, వాహనాలు కొనుగోలు చేసి జల్సాగా తిరగడం సర్వసాధారణమై పోయింది.

కర్రతుమ్మ అక్రమ రవాణా

రాపూరు పరిసర గ్రామాలలో కర్రతుమ్మ చెట్లను అక్రమంగా నరికించి యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. కర్రతుమ్మ

తొరవ ఇవ పేజీలో

చర్మాల కోసం పశువుల వధ

రాపూరు మండలంలోని పలు గ్రామాలలో అడవికి మేతకు వెళ్లిన పశువుల్ని మాటు వేసి చంపి చర్మాలను బస్తీలలో గోప్యంగా విక్రయించి సొమ్ము చేసుకొనే వారి సంఖ్య ఎక్కువవుతుంది. గ్రామాలలో చూడు కట్టించే దున్నలులేక గేదెలు గొడ్డు మోతులవుతూ, రైతులు పాలూ, మజ్జిగకు మొగం వాచి పోతున్నారు. పాలాల్లోకి మేతకెళ్లే దున్నపోతుల్ని పట్టి ఇళ్లలోకి ఈడ్చుకెళ్లి గుట్టుచప్పుడు కాకుండా కొందరు కోసి తింటున్నారు. ఈ పచ్చి

రాపూరులో దొంగల జోరు

హంతకుల్ని పట్టి శిక్షించే ధైర్యం రైతులకు లేకపోతోంది. ఒకరో, అరో దొరికి పోలీసులకు రిపోర్టిచ్చినా, కక్షలు పెరగటం తప్ప ఫలితం శూన్యమవుతోందంటున్నారు. కొంతమంది అడవులలో స్టేవైర్లతో ఉచ్చులు వేసి పశువులను పట్టి రాత్రివేళ ఆటోలలో తరలించి, రాపూరులో కోసి మాంసం, చర్మాలూ అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దళారీ హంతకులకు అడ్డూ అదుపూ లేక పోతోంది. వీరికి కొందరు రాజకీయ నాయకుల అండదం

తొరవ 11వ పేజీలో

కామాక్షి సన్నిధి - అవినీతికి పెన్నిధి

జొన్నవాడ కామాక్షమ్మ ఆలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఈ విభాగం, ఆ విభాగమని తేడా లేకుండా సమస్త విభాగాల్లోనూ అవినీతి తాండవిస్తోంది. దేవస్థానంలో నకిలీ టిక్కెట్ల కుంభకోణం వెలుగు చూశాక విజిలెన్స్ విభాగం దేవస్థానంలో కొన్ని విభాగాల రికార్డులు పరిశీలించగా వారే నోళ్లు వెళ్లబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. విజిలెన్స్ పరిశీలన జరిపిన వాటిల్లో అన్నదానం, దేవస్థానానికి వచ్చే కానుకలు, చీరలు, మాన్యం భూములు, ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, బంగారు ఆభరణాల విషయాల్లో లెక్కలేనన్ని లొసుగులు బయటపడ్డాయి. ముఖ్యంగా నకిలీ టిక్కెట్ల కుంభకోణానికి సంబంధించిన కొన్ని రికార్డులు చూడగా ఇప్పటి వరకు ఒకటిన్నర కోటి రూపాయల స్వాహా బయటపడింది. ఇంకాస్త లోతుగా పరిశీలిస్తే ఈ స్వాహా రెండు నుంచి మూడు కోట్ల రూపాయల దాకా వుంటుందని విజిలెన్స్ అధికారులు ఒక అంచనాకు వచ్చారు. అదే విధంగా

అదో అక్రమాల ఆలయం

నాలుగేళ్ల నుంచి అన్నదానానికి సంబంధించిన లెక్కలు అస్తవ్యస్తంగా వున్నాయి. వీటిలో 20 లక్షల మేర అవినీతి బయటపడేటట్లుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. చీరలు, అమ్మవారికి వచ్చే కానుకల స్వీకరణ వీటికి సంబంధించిన రశీదులలో తేడాలున్నాయి. వాహనాల పార్కింగ్ ఫీజు, చెప్పుల స్టాండ్, ఆఖరుకు పశువులకు పెట్టే గడ్డిని కూడా కొందరు అధికారులు దిగమింగారు. జొన్నవాడ దేవస్థానంలో ఎవరు, ఎప్పుడు, ఎలా ఒక్క పైసా తిన్నా కామాక్షమ్మ ప్రశాంతంగా చూస్తుంటుంది. పాపం పండినపుడు తిన్నదంతా కక్కాల్సిన పరిస్థితిని కల్పిస్తుంది. ఇప్పటి వరకు నకిలీ టిక్కెట్ల కుంభకోణంలో 8 మంది ఉద్యోగులు సస్పెండ్ అయ్యారు. వీరు కోర్టుకు కూడా పోయే అవకాశం లేకుండా దేవాదాయ శాఖ కేవియట్లు దాఖలు చేశారు. వీరి మీద క్రిమినల్ కేసులే తరువాయి. కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి శ్రద్ధ తీసుకొని జొన్నవాడ దేవస్థానంలో అవినీతి ప్రక్షాళనకు నడుం బిగించాల్సి వుంది.

సంస్మరణ



"నీతి మంతులను జ్ఞాపకము చేసుకొనుట ధన్యకరము" – బైబిల్

మా ఉన్నతికి కారణభూతులు – మిమ్మల్ని సదా స్మరిస్తూ..

కీ॥శే॥టి.డి.ఆల్ఫ్రెడ్
డిప్యూటీ కలెక్టర్
జననం: 21.3.1923
మరణం: 7.2.1983

కీ॥శే॥టి.ఫ్లారెన్స్
జననం: 31.10.1925
మరణం: 14.2.1996

కుమారులు - కోడళ్ళు		కుమార్తెలు - అల్లుళ్ళు	
టి.ప్రధానికుమార్	టి.రాజేశ్వరి	ఇ.లీటా శకుంతల	ఇ.ప్రభుదాస్
టి.హేమంత్‌కుమార్	టి.స్వరూపరాణి	బి.శోభాసుభాషిణి	బి.శ్రీనివాస్
టి.అరుణ్‌రాయ్	టి.అనిత		

మనుమలు - మనుమరాండ్రు
ప్రశాంత్, ప్రదీప్, రోమెల్ - ప్రతిమ, స్నిగ్ధ, దీప్తి, వాణి, సాత్విక

మునిమనుమడు - మునిమనవరాలు
కె.జానిసుందరిసింగ్ (పింకు) - ప్రణతి ఫ్లారెన్స్ (రాణి)

నెల్లూరు ముచ్చట్లు

విశ్వకుడు

పనబాక రాక

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి 10తేది నెల్లూరు వస్తారు. ఉదయం చిల్లకూరు మండలం పాలిచెర్లవారి పాళెంలో జరిగే ఇందిరమ్మ ఆదర్శ గ్రామసభకు వెళ్తారు. సాయంత్రం రాపూరు మండలం సిద్ధవరం గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11తేది ఉదయం నెల్లూరు పెద్దాస్పత్రిని తనిఖీ చేస్తారు. మధ్యాహ్నం అల్లూరులో పర్యటిస్తారు. సాయంత్రం నెల్లూరు మీదుగా చెన్నై వెళ్తారు.

గ్రామాలను ఆదర్శ గ్రామాలు చేస్తాం!

దశల వారీగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ద డానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకంలో భాగంగా కోవూరు నియోజక వర్గంలోని పోతిరెడ్డి పాళెం, తరుణవాయి, గండవరం గ్రామాలలో 8తేది జరిగిన గ్రామసభలలో మంత్రి పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు గడిచినా నేటికీ గ్రామీణ ప్రాంతాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినా ప్రణాళికా బద్ధంగా పనులు జరగనందు వల్ల అన్ని గ్రామాలకు సమంగా అభివృద్ధి ఫలాలు చేరలేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలను గుర్తించిన ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం వాటిని సమగ్రంగా అభివృద్ధి పర్చేందుకు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం క్రింద మూడు సంవత్సరాల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ప్రతి మనిషికి తాగునీరు, పారిశుధ్యం, అందరికీ పక్కా గృహాలు, రేషన్‌కార్డులు, అర్హులందరికీ పెన్షన్ వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు కృత నిశ్చయంతో వున్నట్లు తెలిపారు. పోతిరెడ్డిపాళెం గ్రామంలో 100 మందికి నివేశన స్థల పట్టాలు, 9మంది రైతులకు నష్టపరిహారం, తరుణవాయి గ్రామంలో 28 మంది లబ్దిదారులకు ఐఎఫ్ఎస్ పథకం క్రింద లీజు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబు, కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కుమార్తె పెళ్లితో ఛార్జి తీసుకోని ఎస్పీ

నెల్లూరు కొత్త ఎస్పీగా నియమితులైన ఎస్.సూర్యనారాయణ తన కుమార్తె పెళ్లి జరుగుతుండడంతో ఇక్కడ బాధ్యతలు తీసుకోకుండా సెలవు పెట్టారు. నెలాఖరు వరకు పాత ఎస్పీ శివధర్‌రెడ్డినే గుంటూరుతో పాటు నెల్లూరు బాధ్యతలు మోస్తారు.

హెల్మెట్‌లకు భలే డిమాండ్

మార్చి నెల మొదటి వారంలోగా ద్విచక్ర వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్లు ధరించేలా చూడాలని హైకోర్టు ఆదేశించడంతో ఈ ఉత్తర్వులు అమలు చేసేందుకు పోలీస్, రవాణా శాఖలు సన్నద్ధమవుతున్నాయి. అప్పుడే అధికారులు రోడ్లపై నిలబడి ఫైన్లు వేస్తుండడంతో జనం హెల్మెట్ల కోసం షాపులకు పరుగులు తీస్తున్నారు. నగరంలో 80వేలకు పైగా ద్విచక్ర వాహనాలున్నాయి. ఈ మేర స్టాకు రాకపోవడంతో నాసిరకమైన హెల్మెట్లు కొనాల్సి వస్తుంది. మంచి కంపెనీల హెల్మెట్లు మార్కెట్‌లో లభించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రాలేదన్న బాధ భరించలేక భర్త ఉరేసుకుని మరణించిన సంఘటన నెల్లూరులో చర్చనీయాంశమయ్యింది. పొదలకూరు రోడ్డులో నివాసముండే సురేష్ బాబుకు, లక్ష్మీపసన్నతో రెండేళ్ల క్రితం వివాహమయ్యింది. కొన్నాళ్లు సజావుగా సాగిన వీరి కాపురంలో కలతలు రేగడంతో లక్ష్మీపసన్న పుట్టింటికి వెళ్లింది. సురేష్ పలు సార్లు వెళ్లి బతిమలాడినా భార్య రాకపోవడంతో పరువుకు వెరసి 7తేది ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిసింది.

నెల్లూరు బార్ కార్యదర్శిగా రోజారెడ్డి

ఈసారి నెల్లూరు బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించే రీతిలో జరిగాయి. పత్రికలు, సిటీ కేబుల్‌లో ప్రకటనలు, ఇంటింటి ప్రచారం హోరెత్తింది. పూర్వాశ్రమంలో బిజెపి నేపథ్యం గల యువ న్యాయవాది రామిరెడ్డి రోజారెడ్డి బార్ కార్యదర్శిగా అత్యధిక మెజార్టీతో గెలిచారు. ఈయనకు కమ్యూనిస్టులతో సహా అన్ని పార్టీల సానుభూతి పరులైన న్యాయవాదులు మద్దతు పలకడం విశేషం. రోజారెడ్డికి మా అభినందనలు.

పోలీస్ చౌక్‌గా పిలవాలట!

నెల్లూరు పోలీసాఫీసు వున్న ప్రాంతాన్ని ఇకనుంచి 'పోలీస్ చౌక్'గా పిలిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని బదలీ అయిన ఎస్పీ శివధర్‌రెడ్డి వ్యక్తం చేశారు. 7తేది పోలీసాఫీసు ప్రక్కన పోలీసు మోటారు సెక్షన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసాఫీసు ప్రక్కన పెరేడ్ గ్రౌండ్, క్వార్టర్లు, పోలీసు అధికారుల సంఘం కార్యాలయం, పోలీసు వాహనాల షెడ్, పోలీసు లైబ్రరీ వున్న దృష్ట్యా 'పోలీస్ చౌక్'గా పిలిస్తే బాగుంటుందన్నారు. కొత్త ఎస్పీ ఈ ప్రాంతం పేరు మార్పుకు ప్రయత్నిస్తే శివధర్‌రెడ్డి కోరిక తీరుతుంది.

బిజెపి పల్లె పిలుపు

బిజెపి ఈనెల 25తేది నుంచి పల్లె పిలుపు కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ చెప్పారు. 9తేది నెల్లూరు బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నల్గొండ జిల్లా చేవెళ్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని బిజెపి జాతీయ నాయకుడు వెంకయ్యనాయుడు లాంఛన ప్రాయంగా ప్రారంభిస్తారు. పార్టీ నాయకులు కాలినడకన గ్రామాలకు వెళ్లి రాత్రుళ్లు అక్కడే బసచేసి ప్రజల సమస్యలు తెలుసుకొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాల్లోని దుర్వినియోగాన్ని ప్రజల దృష్టికి తెస్తామన్నారు.

ప్లాస్టిక్ గోడౌన్ దగ్ధం

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో 8తేది ఒక ప్లాస్టిక్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ మూలంగా జరిగిన ఈ ప్రమాదంలో హజరత్తయ్య అనే వ్యాపారికి చెందిన రెండు లక్షల రూపాయలు విలువ చేసే ప్లాస్టిక్ సామానులు కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది రంగంలో దిగి మంటలు ఆర్పాల్సి వచ్చింది.

రొట్టెల పండుగకు ప్రత్యేక బస్సులు

రొట్టెల పండుగను పురస్కరించుకొని ఈనెల 11, 12 తేదీల్లో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసి రీజనల్ మేనేజర్ జాన్ భాస్కర్ చెప్పారు. ఈ రెండు రోజుల పాటు నెల్లూరు నుంచి అనుమసముద్రం పేటకు 12 బస్సులు, ఆత్మకూరు నుంచి ఆరు బస్సులు నడుపుతామన్నారు. నెల్లూరు – చెన్నై మధ్య రెండు, నెల్లూరు – బెంగుళూరు మధ్య నాలుగు, నెల్లూరు – కదరిల మధ్య రెండు, నెల్లూరు – కడప మధ్య ఎనిమిది, నెల్లూరు – విజయవాడ, నెల్లూరు – తిరుపతి మధ్య చెరు ఆరేసి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

మహిళా కానిస్టేబుల్ ఘనత

రాష్ట్ర స్థాయి వెటరన్ అమెచ్యూర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ – 2006లో నెల్లూరుకు చెందిన మహిళా కానిస్టేబుల్ ఆర్.అమృతవల్లి ఐదు పతకాలను సాధించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అమృతవల్లి, గుంటూరు పోలీస్‌స్టేడియంలో జనవరి 27నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన 26వ ఎపిస్టేట్ వెటరన్ అమెచ్యూర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్నారు. 5 కిలోమీటర్ల నడక, 5 కిలోమీటర్ల పరుగు పందెం, 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలను సాధించారు. 400 మీటర్ల రిలే పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని, 1600 మీటర్ల రిలే పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచి కంచు పతకాన్ని కైవసం చేసుకొన్నారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో కానిస్టేబుల్ అమృతవల్లి ఐదు పతకాలు సాధించడం పట్ల జిల్లా ఎస్పీ శివధర్‌రెడ్డి తన బంగ్లాలో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు ఇదే పరంపరను కొనసాగిస్తూ మరిన్ని పతకాలను సాధించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.

చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు ప్రభాకరరెడ్డి చేయూత

హృద్రోగాల బారినపడ్డ నిరుపేద చిన్నారులకు పునర్జన్మ ప్రసాదిస్తున్న నెల్లూరులోని చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు ప్రముఖ కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని 5తేది ఫౌండేషన్ ఛైర్మన్ కెవి రత్నంకు స్వయంగా అందించారు. ప్రతి యేడాది ఫౌండేషన్ కొంతమేర విరాళాన్ని ఇస్తానని ప్రభాకరరెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. ఫౌండేషన్ నేతృత్వంలో ఇప్పటివరకు 112 గుండె ఆపరేషన్లు విజయవంతంగా జరిగాయి.



నెల్లూరు వెంగళరావునగర్‌లో కృష్ణసాయి సేవా సమితి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సామ్రాట్ క్లినిక్ అధినేత డాక్టర్ సుధాకర్.

పోలీసుల అదుపులో పాత నేరస్తులు

రొట్టెల పండుగను పురస్కరించు

కొరవ 7వ పేజీలో

లంచావతారం

2వ పేజీ కొరవ

చెప్పారట. అది మంత్రి గారికి తీవ్రమైన కోపం తెప్పించింది. తనను సంతృప్తి పరచకుండా మీరీ పదవులలో ఎట్లా కొనసాగుతారో చూస్తానని బెదరించి మరీ ఇంత దూరం తెచ్చారని చెప్తున్నారు.

ఈ పాలక వర్గాలన్నిటికీ తెలుగు దేశం హయాంలో ఎన్నికలు జరిగాయి. అందువల్ల వాటిలో వున్నదంతా తెలుగు దేశం వాదులే. ఆ సాకు చూపించి ముఖ్యమంత్రిని ఒప్పించారు. మాక్స్ చట్టం లాభ నష్టాలు, ప్రయోజనాల గురించి ఆయన పెద్దగా శ్రద్ధ పెట్టకుండా మంత్రి మాట విని, సమ్మతి తెలిపారు. ఇప్పుడు ఈ అంశం హైకోర్టుకు వెళ్లి, ప్రభుత్వం ఇరకాటంలో పడడంతో ఏమి జరిగిందన్న ఆరా తీశారు ముఖ్యమంత్రి. అందులో గొల్లపల్లి వారి లంచావతారం బరి తెగించింది. తనను మంత్రి తప్పు దారి పట్టిస్తుంటే మీరేమి చేస్తున్నారని తన పేషీ అధికారులను తీవ్రంగా మందలించారు ముఖ్యమంత్రి.

ఇప్పుడు ఏమి చేయాలో ప్రభుత్వానికి పాలుబోవడం లేదు. హైకోర్టు ఆదేశం ప్రకారం పాలక వర్గాలకు మళ్లీ పెత్తనం అప్పచెప్పడం ప్రభుత్వానికి అవమానం క్రింద లెక్క. అది నివారింపబడాలంటే సుప్రీంకోర్టును ఆశ్రయించడమొక్కటే శరణ్యం. ఏది ఏమైనా ఒక మంత్రి లంచాల కక్కుర్తికి వేలాది మంది రైతుల బ్రతుకులతో ముడిపడి వున్న సంస్థలను రాజకీయ రొంపిలోకి లాగి, భ్రష్టు పట్టించడం మాత్రం సమర్థనీయం కాదు. దీనివల్ల ఆయా రైతాంగంలో ప్రభుత్వం పట్ల అనవసర వ్యతిరేక భావనలు రేకెత్తే ప్రమాదం కల్గుతున్నది.

సగం క్యాబినెట్

మొదటి పేజీ కొరవ

బడ్జెట్ సమావేశాలు ఎంతో ప్రాధాన్యం కల్గినవి. ప్రతి శాఖ తరఫున మంత్రులు అసెంబ్లీలో పద్దులు సమర్పించాలి. వాటిపై ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. నెలన్నర పాటు సమావేశాలు జరుగుతాయి కాబట్టి, ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలు కూడా ఎక్కువే. వాటికి సమాధానాలు రాబట్టి వాటిని అధ్యయనం చేసి, సమాధానాలు చెప్పవలసి వుంటుంది మంత్రులు. అందుకు ఎంతో సమయం పడుతుంది. ఒక్కొక్క మంత్రి ఆరేడు శాఖలకు సమాధానాలు చెప్పడం ఎంతో ప్రయాసతో కూడుకున్న విషయం. అందువల్ల ఏ ముఖ్యమంత్రి అయినా బడ్జెట్ సమావేశాల నాటికి తన మంత్రి వర్గానికి ఒక స్వరూపం ఇస్తారు. కానీ రాజశేఖరరెడ్డి గారు మాత్రం ఆ జోలికి వెళ్లలేదు. అసెంబ్లీలో మంత్రులు సమాధానాలు చెప్పడంలో తడబడితే వచ్చే ఇబ్బంది ఏదీ లేదు కానీ; మంత్రిత్వాలు రాలేదు అన్న కసితో ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తేనే చీకాకు అన్న ధోరణిలో అరకొర క్యాబినెట్‌తోనే బడ్జెట్ సమావేశాలకు సిద్ధం అవుతున్నారాయన. ఎంతైనా తన కుర్చీ పదిలంగా చూసుకుంటేనే కదా, తర్వాత విషయాలన్నీ

విస్తరణకు దూరం

మొదటి పేజీ కొరవ

గురౌతారు. మంత్రిత్వాల ఆశతో ఇంత కాలం ముఖ్యమంత్రి పట్ల అత్యంత విధేయత చూపుతున్న వారంతా ఒక్కసారిగా తిరగబడడం ఖాయం. కెఎస్ రావు వారికి ఆదర్శంగా మారుతాడు. సోనియాగాంధీని తిడితేనే పార్టీలో దిక్కు లేనప్పుడు ముఖ్యమంత్రి ఎంత అన్న లెక్కలేనితనం రాజ్యం చేస్తుంది. పార్టీకి కానీ, ప్రభుత్వానికి కానీ అది ఎంతమాత్రం మంచిది కాదు. అందువల్ల కనీసం మరొక నాలుగైదు నెలలు ఆ జోలికి వెళ్లకపోవడమే తనకు, తన ప్రభుత్వానికి మంచిదన్న నిర్ణయానికి వచ్చేశాడు ముఖ్యమంత్రి. మే, జూన్ నెలల్లో జరగనున్న పంచాయతీ, మండల ఎన్నికల వరకు ఆ ఊసే ఎత్తేది లేదని తేల్చి చెప్పేశాడు వైఎస్. మండలాలలో ఎవరు ఎక్కువగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని వస్తే వారికే అవకాశం అన్న సందేశం ఇవ్వబోతున్నారు ముఖ్యమంత్రి. మొన్నటి మునిసిపల్ ఎన్నికలలో కూడా ఇదే ధోరణి అనుసరించారాయన. అది మంచి ఫలితాలు ఇచ్చింది కూడా. ఈ ఎత్తుగడ వల్ల రెండు వుపయోగాలు వున్నాయి. ప్రతి ఎమ్మెల్యే కూడా తన పరిధిలో అత్యధిక స్థానాలు గెలిపించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తాడు. దానితో కాంగ్రెస్‌కు ప్రజలలో పలుకుబడి తగ్గలేదన్న సంకేతం నిర్ధారణ అవుతుంది. అంతవరకు ఎమ్మెల్యేలు మంత్రిత్వాలు అంటూ తన వెంట పడకుండా నియోజక వర్గాలకు వెళ్లిపోతారు. అదే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేస్తే, పదవులు రానివారు తమ తమ జిల్లాలలో మండల ఎన్నికలలో పార్టీకి వెన్నుపోట్లు పొడవడం ఖాయం. దానివల్ల పార్టీకే కాక, తన కుర్చీకి కూడా ఇబ్బంది వస్తుంది.

ముఖ్యమంత్రి

12 పేజీ కొరవ

తీసుకునే అవకాశం ఏర్పడుతుంది.

అయితే క్రీడల మంత్రి ఎం.సత్యనారాయణరావుకు వున్నట్లుండి రాజ్యసభ మోజు కలగడంతో, కెవిపి అవకాశాలు ఇబ్బందిలో పడిపోయాయి. వీరిద్దరూ వెలమ కులానికి చెందిన వారు కావడమే ఆ ఇబ్బంది. సత్యనారాయణరావుకు రాజశేఖరరెడ్డి మీద చాలాకాలం నుంచి గుర్రుగా వుంది. ఆయన ముఖ్యమంత్రి కావడానికి తాను రాష్ట్రంలోని అందరు సీనియర్ల కన్నెర్రకు గురైనా లెక్క చేయకుండా సహకారం అందజేస్తే, ఆయన మాత్రం తనకు దేవాలయాలు, క్రీడలు వంటి ప్రాధాన్యత లేని శాఖలు ఇచ్చి అవమానించాడన్నది కోపం. దేవాలయ భూముల కుంభకోణంలో తన పాత్ర వుందన్న అభిప్రాయం కల్పించి, భ్రష్ట పట్టించారన్న కినుక కూడా వుంది. అయితే ఆ సాకుతో తనకు మంత్రిత్వం నుంచి ఉద్వాసన పలకకుండా శాఖ మార్చి కొంతలో కొంత పరువు దక్కించాడన్న కృతజ్ఞతతో ఆ కోపాన్ని అదుచుకుంటూ వస్తున్నాడు. అయితే ఇట్లా అవమానాలు పడుతూ ఇక్కడ అనామకంగా పడి వుండే కంటే, రాజ్యసభకు ఎన్నికై ఢిల్లీకి వెళ్లిపోతే శేష జీవితం సుఖంగా కొనసాగుతుందన్న ఆలోచన కలిగిందాయనకు. దానితో నిశ్శబ్దంగా పావులు కదుపుతున్నారు. ఎమ్మెస్సార్‌కు రాజ్యసభ ఇవ్వాల్సిన పరిస్థితే వస్తే కెవిపికి అవకాశం దక్కదు. అది జరగడానికి లేదన్నది ముఖ్యమంత్రి పట్టుదల.

కేంద్రమంత్రి దాసరి నారాయణరావుకు ఈసారి రాజ్యసభ సభ్యత్వం దక్కకుండా అడ్డు కొట్టాలన్నది ముఖ్యమంత్రి పట్టుదల. వీరిద్దరి మధ్య ఎన్నికల నాటినుంచే ఉప్పులో నిప్పుగా వుంది పరిస్థితి. అవకాశం దొరికినప్పుడల్లా అటు అధిష్టానం దగ్గర, ఇటు రాష్ట్రంలో కూడా దాసరి, ముఖ్యమంత్రి వ్యతిరేక చర్యలకు ఒడిగడుతున్నారు. ప్రయివేటు సంభాషణలలో పదునుగా మాట్లాడుతున్నారు. దాసరిని దెబ్బ తీయడానికి నరసాపురం ఎమ్పీ హరిరామ జోగయ్యను ప్రయోగించాడు ముఖ్యమంత్రి. దాసరి నారాయణరావు అవినీతి అదుపు తప్పుతున్నదని; ఎమ్పీ లాడ్స్ పథకానికి కూడా 25శాతం లంచం తీసుకున్నాడని హరిరామ జోగయ్య, సోనియాగాంధీకి ఫిర్యాదు చేశాడు. పత్రికలలో వ్రాయించారు. దానితో దాసరి, రాజశేఖర రెడ్డి అవినీతిపై అధిష్టానానికి ఒక రహస్య నివేదిక సమర్పించారు. దానితో వైఎస్ మరీ రెచ్చిపోయారు. ఎట్టి పరిస్థితులలోను దాసరిని కేంద్రమంత్రి వర్గంలో కొనసాగనివ్వరాదన్నది వైఎస్ పట్టుదల. ఆయనకు రాజ్యసభ స్థానం దక్కకుండా చేస్తే తప్ప అది సాధ్యం కాదన్న సంగతి తెలుసు కాబట్టి, అందుకోసం పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావును ఎరగా వేస్తున్నారిపుడు.

కెకె, దాసరిలిద్దరూ కాపు వర్గానికి చెందినవారు కాబట్టి, ఇద్దరిలో ఒకరికే అవకాశం దక్కాలి. మొన్నటి ఫ్లినరీ నిర్వహణ వల్ల కేశవరావు ఢిల్లీ పెద్దల దృష్టిలో పడ్డారు. అంత పెద్ద కార్యక్రమాన్ని అంత సుకరంగా నిర్వహించడంలో ముఖ్యమంత్రితో పాటు తన పాత్ర కూడా వుందన్న సందేశాన్ని ఢిల్లీ పెద్దల దృష్టికి తేవడానికి కెకె పడిన తాపత్రయం అంతా ఇంతా కాదు. ఫ్లినరీ బహుమతిగా తనకు రాజ్యసభ గ్యారంటీ అని ఆశ పడుతున్నారాయన. వైఎస్‌కు కూడా కెకెను ఇక ఎంతో పెద్ద ప్రతిఫలం కాదు. గత ఎన్నికలలోనే ప్రతాపరెడ్డి ముచ్చట తీర్చవలసింది. కానీ అప్పుడు అధిష్టానం అవకాశం ఇవ్వక పోవడంతో వాయిదా పడింది. ఇప్పుడు కూడా ఇవ్వలేక పోతే ఇక స్నేహానికి అర్థం మిగలదు. అయితే అది అంత సులభమా అన్నది ప్రశ్న. అధిష్టానం గనుక తనకు ఒక స్థానం మాత్రమే ఇవ్వచూపితే ఎవరికి సర్దుబాటు చేయాలి అన్నది పెద్ద సంకటం కాబోతుంది. కెవిపి, ప్రతాపరెడ్డిలలో ఎవరిని ఎంచుకోవాలో తేల్చుకోవడం చాలా కష్టం.



గూడూరులో జరిగిన కార్యక్రమంలో మిల్గ్లాస్ విశాఖపట్నం ఎమ్పీ జుద్దేవరెడ్డి చదువుల మంత్రి రాజ్యలక్ష్మిలతో ఎస్ఎస్ డీలక్స్ అధినేత మధు.

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

కొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో భాగంగా 400 మంది పోలీసులను బందోబస్తుకు వినియోగిస్తున్నారు. దొంగతనాలు జరగకుండా చూసేందుకు జిల్లా మొత్తం మీద 72 మంది పాత నేరస్తులను పోలీసులు ఇప్పటివరకు అదుపులోకి తీసుకొన్నారు.

వేటగాళ్ల వల

5వ పేజీ కొరవ

ప్రజలు పెదవి విరుస్తున్నారు. పక్షులను వేటాడి చంపుకు తినే వారిపై కఠిన చర్యలు తీసుకునే వారు లేకపోవడంతో వేలాది పక్షులు మృత్యువాత పడుతున్నాయి. పక్షులను వేటాడుతున్న గ్రామాలలోని సెక్రటరీలు, తలారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పక్షులను రక్షించవలసిన బాధ్యత స్వీకరించాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు, వన్యప్రాణి సంరక్షణ విభాగం అధికారులు తగిన చర్యలు తీసుకొని పక్షులను వేటాడే వారిని కఠినంగా శిక్షించి వీటిని రక్షించే బాధ్యత చేపట్టాలి.



దిగ్భ్రాంతులతో గృహప్రవేశం!

కె.ప్రవీణారెడ్డి నూళ్లూరుపేట

* మా యిల్లు నాలుగు రోడ్లలో వుంది? ఎందుకిల్ల గృహం ఎక్కిరావడం లేదు?

మీ ప్లాను ప్రకారం తూర్పు ఆగ్నేయం, దక్షిణ నైరుతి ఉత్తర వాయువ్యం, పశ్చిమ నైరుతి రోడ్లు వున్నచోట నిర్మించిన యిళ్లు కలిసిరావు.

వి.వి.నాయుడు నాగులవెల్లటూరు

* 99లో గృహం నిర్మించి చేరాము. కలిసి రావడం లేదు?

ఉత్తర స్థలాన్ని విపరీతంగా వదిలారు. ప్రహరీని నిర్మించండి. అనేక దోషాలు ప్లానులో వున్నాయి.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 5532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

ఎన్.రాధేశ్యామ్ హైదరాబాద్

* ఇంటికి తూర్పు ఈశాన్యమే వీధి బాగుంది. తక్కినవన్నీ బాగులేవు.

మూడు వీధులు చెడు ప్రభావాలు సూచిస్తున్నాయి. ఈశాన్యం వల్లే మీరీ మాత్రమైనా వున్నారు.

సి.నారాయణ కాణిపాకం

* పగిలిన బిందెలు ప్రతిరోజు బద్దలవ్వడం లేదు. వాస్తు దోషమేనంటారా?

ప్లాను ప్రకారం 'జీవన్మృతికి' దోషాలేమీ లేవు. మీరిద్దరూ ఒకసారి నిపుణులైన డాక్టర్ని కలవడం మంచిది.

రౌడీ లీడర్

5వ పేజీ కొరవ

గ్రామాల్లో కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పర్యటిస్తున్నారు. మండలంలోని అన్నారెడ్డిపాళెం, దువ్వూరు, తరుణవాయి, వంగల్లు గ్రామాలను ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేశారు. పోలంరెడ్డి 6తేది అన్నారెడ్డిపాళెం, 7తేది దువ్వూరుగ్రామసభల్లో పాల్గొన్నారు. 8తేది తరుణవాయిలో జరిగిన గ్రామ సభలో మంత్రి రాజ్యలక్ష్మమ్మతో కలిసి వచ్చారు. 12న వంగల్లు గ్రామంలో పర్యటించాల్సి వుంది. దువ్వూరు గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్‌కార్డు లేని ప్రతి ఒక్క నిరుపేదకు తమ ప్రభుత్వం పార్టీతో సంబంధం లేకుండా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందన్నారు. దువ్వూరు గ్రామంలో 75 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కుటుంబ యజమాని మరణించిన వారికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ పథకం క్రింద ఐదువేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం కావాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు.



పేద పిల్లలకు గుండె ఆపరేషన్లు చేయించే నిమిత్తం నెల్లూరులోని చిన్నారి హార్ట్ ఫౌండేషన్ ఛేర్మన్ కె.వి.రత్నంకు లక్ష రూపాయల విరాళమందిస్తున్న కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.

పి.రుక్మిణమ్మ తడ

* ఈ ప్లాను ప్రకారం యిల్లు కట్టాము. వారు మరణించారు. పిల్లవాడు అప్రయోజకుడయ్యాడు.

నైరుతి మూత యింటి యజమానికి మృత్యువు. తూర్పు హద్దు నిర్మాణం వల్ల పిల్లలు అప్రయోజకులవుతారు.

ఎస్.సూర్యకుమారి గుంటూరు

* వంటింటికి ఎదురుగా 'తులసికోట' వుండవచ్చా?

వంటింటికి వాయువ్యంలో తులసికోట నిషిద్ధం, ఈశాన్యం వైపు వుంచుకోవచ్చు.

డా॥ కె.పి.ఆర్. కర్నూలు

* నిజానికి నాకు వాస్తుపై నమ్మకం లేదు. అయినా మీ సమాధానాలు చూస్తుంటే 'శాస్త్రీయత' ఉందనిపిస్తూ వుంది.

వాస్తు 'సైన్సు' అని నిర్ధారణ అయ్యాకే నేను ఇందులోకి దిగాను.

మునిసిపల్ ఇంజనీర్‌పై ధ్వజం

కావలి పురపాలక సంఘం డిప్యూటీ ఇంజనీరుపై మునిసిపల్ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పాలకవర్గం ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. దీనివల్ల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో నత్తనడకన సాగుతున్నాయని ప్రతి పనికి లంచాలు డిమాండ్ చేస్తారని, ఇవ్వనిదే పనిచేయరని విమర్శించారు. సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని ఎప్పుడు కార్యాలయానికి వస్తారో వెళ్తారో తెలియదని కౌన్సిలర్లు కన్నుబొన్నుమంటున్నారు. ఆయన విధులు నిర్వర్తించిన చోట ఎక్కడా మంచి పేరు లేదని గుర్తు చేస్తున్నారు. తక్షణం ఆయన బదలీ చేయాలని కోరుతూ కౌన్సిలర్ల సంతకాలు సేకరించి ఎమ్మెల్యే పార్వతమ్మ మీద ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఇంజనీర్ బదలీ డిమాండ్‌కు ముఖ్య కారణం ఓ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పున్న పారిశుధ్య పని కాంట్రాక్టును ఆయన నుంచి తొలగించి దీనికి అనుకూలమైన ఒక మహిళకు అప్పగించడంతో ఈ నాయకుడు కోర్టు నాశ్రయించి పారిశుధ్య పనులు నిర్వహించడమేనన్నారు.

వెంకటగిరిలో వరుస దొంగతనాలు

వెంకటగిరిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ వారంలోనే పట్టణంలోని కర్ణకమ్మవీధి, శివాలయం వీధి, కాశీపేట ప్రాంతంలో దొంగతనాలు జరిగాయి. తాళాలు వేసి వున్న ఇళ్లను ఎంచుకొని దొంగతనాలు చేస్తున్నారు. ఇటీవల ఒక ఇంట్లో వీరువాను ఎత్తుకెళ్లి ఊరు బయట దాన్ని పగులగొట్టి దోచుకొని సంచలనం రేపారు. గత ఏడాది వెంకటగిరిలో వరుసగా దొంగతనాలు జరిగాయి. పోలీసులు దొంగలను పట్టుకోవడంలో వైఫల్యం చెందడాన్ని ప్రజలు విమర్శిస్తున్నారు.

బిల్లుల కోసం కాంట్రాక్టర్ నిరాహారదీక్ష

ట్రాన్స్‌కోలో పని చేసి బిల్లులు చెల్లించమంటే పెద్ద మొత్తంలో లంచాలు డిమాండ్ చేస్తున్నారంటూ కావలి డిఇ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తూ నిరసన తెలుపుతున్నాడో కాంట్రాక్టరు. అల్లూరుకు చెందిన వై.చంద్రశేఖరరెడ్డి అనే కాంట్రాక్టర్ గత 15 ఏళ్లుగా ట్రాన్స్‌కో, ఎపిఎస్ఇబిలో కాంట్రాక్టర్‌గా పనులు చేస్తున్నాడు. అయితే 2004 సంవత్సరంలో ఆయన చేసిన సింగల్ ఫేస్ పనులకు సంబంధించి బిల్లులు ఇవ్వకుండా ట్రాన్స్‌కో అధికారులు తొక్కి పెడుతుండడంతో ఈ కాంట్రాక్టర్ ఎపిఎస్‌పిడిసిసి, ట్రాన్స్‌కో సిఎండి రేచల్ ఛటర్జీ దృష్టికి తీసుకెళ్లడంతో గత సంవత్సరం కొంత మేర చెల్లించారు. మిగతా బిల్లులకు లంచం డిమాండ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారంటూ గత వారం రోజులుగా కావలి ట్రాన్స్‌కో డిఇ కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్ నిరాహార దీక్ష చేస్తున్నారు.

సంగంలో ప్రారంభమైన సెల్ టవర్

సంగంలో బిఎస్ఎన్ఎల్‌కు చెందిన సెల్ టవర్‌ను 3తేది కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అధికారికంగా ప్రారంభించారు. త్వరలో కార్డ్‌లెస్ ఫోన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. సంగంలో పిహెచ్‌సి నిర్మాణానికి, జాతీయ రహదారికి మరమ్మత్తుల నిమిత్తం తగిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఫోన్ బిల్లులు చెల్లించేందుకు సంగంలో కౌంటర్ లేనందున బుచ్చి, నెల్లూరులకు వెళ్లి బిల్లులు చెల్లించవలసివస్తోందని కొందరు వినియోగదారులు టెలికాం జిఎంను కలిసి స్థానికంగా కౌంటర్‌ను ఏర్పాటు చేయమని కోరారు.

అవినీతి చీకట్లు

5వ పేజీ కొరవ

కట్టను విద్యుత్ ప్లాంట్లకు ఉపయోగిస్తుండటంతో కట్టకు బాగా గిరాకీ పెరిగి పలువురు వీటి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఇంత విలువైన చెట్లను అక్రమ రవాణా జరుపుతుంటే అధికారులేమో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. రైతుల పొలాల్లోనే గాక ప్రభుత్వ భూముల్లో విపరీతంగా పెరిగి వున్న చెట్లను



నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి వేదికపై ఎమ్మెల్యే ద్రవ్యం ఆరం రామనారాయణరెడ్డి, ఆరం వివేకానందరెడ్డిల మధ్య డాక్టర్ జెట్టి శేషారెడ్డి వున్నారు.

సైతం నిర్దాక్షిణ్యంగా సరికించి లారీల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామ కార్యదర్శులు వీరి వద్ద ముడుపులు తీసుకొని రవాణాకు పర్మిషన్ లెటర్లు ఇస్తున్నారు. వీటి రవాణా నిత్యం జరుగుతూ లారీల ద్వారా కొన్ని వందల లోడ్లు తరలిస్తున్నట్లు గ్రామీణులు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో ఈ చెట్లను వేలం ద్వారా విక్రయించి వచ్చే రాబడిని ఖజానాకు జమ చేయాల్సి వుంది.

సాహిత్యాకాశంలో 'ప్రస్థానం' చంద్రుడు

సాహిత్యం సామాజిక విప్లవానికి కేంద్రబిందువు. దాని మూలం అక్షరం కావచ్చు. ఏ మూలనో దాగిన 'అగ్నికణం' కావచ్చు. అది రాజుకోవడమే చైతన్యం. ఆ చైతన్యమే సామాజిక విప్లవాన్నీ 'ప్రోది' చేస్తుంది.

ఆరాటం, పోరాట పటిమకు మధ్య ఈ చైతన్యం మధ్యవర్తిత్వం నెరపుతుంది.

సాహిత్యంలో ఈ పరిణామం రావడానికి సాహిత్య పత్రికలు గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తాయి. అట్లాంటి సుదీర్ఘమైన బాధ్యతను నిర్వహించిన పత్రికలు భారతి, ఆంధ్రపత్రిక.

ఈ నేపథ్యంలో సాహిత్య ప్రస్థానం, నేటి నిజం, పత్రిక, చినుకు, రచన, సాహిత్య నేత్రం, జరుగుతున్న చరిత్ర వంటి పత్రికల ఆవిర్భావం సాహిత్య లోకంలో నూతనోత్సాహం, ఉత్తేజాలను రగుల్కొల్పాయి.

విభిన్నమైన శైలీ విన్యాసాలతో, ఆకర్షణీయంగా 'సాహిత్య ప్రస్థానం' త్రైమాసికను ప్రజాశక్తి ప్రచురించడం ఎంతయినా ముదావహం.

రచయితలను బట్టి గాక 'ప్రతిభ' ఆధారంగా రచనల్ని ఎంపిక చేయడం, సరికొత్త అంశాల్ని చక్కని శిల్పం గల రచనల్ని ప్రచురించడం రచనల్లో విభిన్న కోణాల్ని స్పృశించడం ముదావహం.

2005 డిసెంబరు నాటి సంచికలో ప్రముఖ నాటకకర్త 2005 నోబుల్ సాహిత్య బహుమతి గ్రహీత 'హరోల్డ్ పింటర్'పై విశ్లేషణాత్మక వ్యాసం 'ధిక్కార స్వరానికి పురస్కారం' నిండుగా వుంది.

నోబుల్ ప్రసంగంలో 'హరోల్డ్ పింటర్' 'పాబ్లో నెరుడా!' కవిత 'ఒకానొక ఉదయం తగలబడి పోతోంది' ప్రస్తావించడం ద్వారా వారి ఉపన్యాసానికి నిండుదనం రావడమే గాక పౌరులపై బాంబుదాడులను అంత భయానకంగా వర్ణించిన 'నెరుడా' కవిత్వాన్ని మన ముందుంచినట్లయింది.

'అక్షర భీముడు, సాహిత్య బోయి' బోయి భీమన్నకు నివాళి సంక్షిప్తంగా వున్నా, ఒక స్మృతి శకలాన్ని వివరించినట్లుంది.

శంకరరావు ఈగలు, వివిఎన్ స్వామి 'కుంఠనం' కథలు కథల్లో మంచి కథలను చవి చూపించాయి.

వై.శ్రీరాములు 'మల్లెపువ్వు ఏ దేశం' వ్యాసం కాస్త 'మంద్రంగా' వున్నా సాహిత్యాంశాల్ని స్పర్శించింది. ఎ.హరినాథరెడ్డి సామాజికోద్యమాలు, శ్రీమతి శివకౌముదీదేవి 'తాలెరుకపై విశ్లేషణ, 'శరత్ బాబుపై ఓ విహంగ వీక్షణం, సుబ్బరాయశాస్త్రి సాహిత్య పరిశీలన కాస్త బరువుగా వున్నా విషయ పరిజ్ఞానాన్ని పాఠకులపై గుప్పించాయి. పుస్తకాల సమీక్షలు, సాహిత్య సభల వివరాలు విషయ పరిపుష్టిని కలిగి వున్నాయి.

'స్వీకారం'లో సచిత్రంగా పుస్తకాల ముఖాలు ప్రచురించిన పద్ధతి బాగుంది. అనంతపురం సాహిత్య సమావేశాలపై వి.హరినాథరెడ్డి రాసిన వ్యాసం చదివాక 'అనంత'లో ఇంతటి సాహిత్య జాగృతి వుందా అనిపించింది? నేనూ అనంతపురం, ధర్మవరం విద్యార్థిని (1971–77). అప్పటి సాహిత్యాంకురాలేవీ ఈ సదస్సులో కనిపించక పోగా 'కొత్త గొంతుకలు' పదుల సంఖ్యలో ఆవిష్కరింపబడటం ఆనందాన్ని కలిగించింది.

పుస్తక సమీక్ష

'సాహిత్య ప్రస్థానం'
(త్రైమాసిక సాహిత్య పత్రిక)
సంపాదకులు
తెలకపల్లి రవి
సమీక్షకుడు
పాయసం సుబ్రహ్మణ్య మహర్షి
ప్రతులకు: సంపాదకులు,
1-1-187/1/2, వివేక్‌నగర్,
చిక్కడపల్లి, హైదరాబాద్ - 20.
పేజీలు: 68 వెల: 10/-

అనంతపురం సరైన వేదికను పునర్నిర్మించుకొని జయకేతనం ఎగుర వేయాలన్నది నా ఆశ - ఆకాంక్ష!

ఏది ఏమైనా ప్రజాశక్తిలో వి.కృష్ణయ్య, లక్ష్మయ్య, తెలకపల్లి రవి సాహిత్యానికి ఓ పెద్ద స్టేజీని ఆవిష్కరించారు. సాహిత్య ప్రస్థానాన్ని ఉపయోగించుకొని, తమ రచనల్ని ఆమోద యోగ్యంగా పాఠకులకందించాల్సిన బాధ్యత ఇక రచయిత్రు)తలది.

మిత్రులు తెలకపల్లి రవి ఉత్సాహం, ఉద్వేగం వున్న రచయిత. వారి సారథ్యంలో 'సాహిత్య ప్రస్థానం' కవుల, రచయిత్రు)తల ఆస్థానం కావాలన్నది నా అభిలాష! ఆకాంక్ష!!

సినిమా

తెరతీయాల్సిందే...

చురాలియా హై తుమ్‌నే రీమిక్స్ పాటతో దేశాన్ని ఒక ఊపు ఊపిన రాఖీసావంత్ బాలీవుడ్‌లో ఐటమ్ క్వీన్‌గా రూపు దాల్చింది. మూడేళ్లుగా రాఖీ హవా బాలీవుడ్‌లో తగ్గలేదు. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన ఆమెను అందాల ప్రదర్శనతోనే అవకాశాలు వస్తున్నట్లుందే అంటే; అవసరం లేనపుడు అందాలు ప్రదర్శించడానికి నేను వ్యతిరేకిని. అందుకే హవస్ చిత్రంలో అవకాశం వదలుకున్నా. అది సెక్స్‌కు సంబంధించినది. ముద్దు సన్ని

పీనీ జీవితంపై రాఖీసావంత్

వేశాల్లో నటించేందుకు నేను ఒప్పుకోను. 'మైహనా' సినిమా ఆడిషన్ కోసం అతి పలుచని స్కర్టుల్నీ, టీ-షర్టుల్నీ రాఖీ ధరించింది. ఈ విషయాన్నే అడిగితే ఏం ధరించాలనేది నాకు సమస్య కాదు. ఇక్కడకు రావడానికి చాలా కష్టపడ్డాను. నిలదొక్కుకోవాలంటే కొన్నిసార్లు దేహాన్ని ప్రదర్శించక తప్పదు. మంచి డ్యాన్సర్‌ని కాబట్టే జనం నన్ను గుర్తిస్తున్నారే గాని, ఎక్స్‌పోజ్ చేస్తున్నానని కాదని సమర్థించుకొంటుంది రాఖీ. ఈమె తీరు నచ్చని భర్త సావంత్ ఇల్లు వదలి ఒంటరిగా జీవిస్తున్నాడు. ఎప్పుడో పండగలు, పబ్బాలకొచ్చి పరామర్శించి పోతాడట.



'ఇద్దరు అత్తల ముద్దుల అల్లుడు'లో సీత, రాజేంద్రప్రసాద్, కోవై సరళ

ఐశ్వర్య, అభి "షేక్"

తాజా ప్రేమాయణం

మొన్న సల్మాన్‌ఖాన్‌తో, నిన్న వివేక్ ఒబరాయ్‌తో ప్రేమాయణం సాగించిన ఐశ్వర్యరాయ్ తాజాగా అభిషేక్‌బచ్చన్‌తో రొమాన్స్ నడుపుతున్న విషయం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్ అయ్యింది. వీరి రొమాన్స్‌కు పెద్దల అంగీకారం వుందనే వార్తలు అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాయి. అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ ప్రస్తుతం జెసి దత్తా రూపొందిస్తున్న 'ఉమ్రాన్ జాన్' చిత్రంలో నాయకా, నాయికలుగా నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి నటించడం ఇదే తొలిసారి కాదు. వీరిద్దరూ తొలిసారి 'కుచ్ నా కహో' సినిమాలో జంటగా నటించారు. ఈ సినిమా ఫ్లాప్ అయినా అప్పుడే వారి మధ్య స్నేహం మొగ్గ తొడిగింది. 'ఉమ్రాన్ జాన్'లో నటించే నిమిత్తం ఇళ్లకు దూరంగా చాలా రోజులు గడపాల్సి రావడంతో ఐశ్వర్య, అభిషేక్ మధ్య స్నేహం మరింత ధృవపడి, ప్రేమగా మారిందంటున్నారు. జైపూరులో దాదాపు నెల రోజుల పాటు ఈ సినిమా షూటింగ్ జరిగింది. ఈ కాలంలోనే వారు బాగా దగ్గరయ్యారని యూనిట్ సభ్యులు ప్రచారంలోకి తెచ్చారు. ఈ మధ్య తన ఇంటికి అభిషేక్ డిన్నర్ కోసం ఐశ్వర్యను పిలవడంతో ఈ విషయానికి ఎక్కడ లేని ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ జంటకు జయా బచ్చన్ ఆశీస్సులు పుష్కలంగా వున్నాయనేమాట గట్టిగా వినిపిస్తోంది. జయా బచ్చన్ పెళ్లి చేయాలని తొందరపడుతున్నా బిగ్‌బి మాత్రం మరికొంత కాలం వేచి చూడాలనే వుద్దేశంలో వున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల అమితాబ్ ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చేరిన సమయంలోనూ ఐశ్వర్య, అభిషేక్ వెన్నంటే వుండింది.

లయ తప్పిందా?

లయ బద్ధంగా కనిపించే శరీరా

కొరవ 11వ పేజీలో

కోర్టు బోనులో రంభ

దాలా సినిమాల్లో కోర్టు సీను లుంటాయి. ఈ సీనుల్లో నటించే నటీనటులు ఆయా సన్నివేశాల్లో తిరుగులేని అభినయాన్ని ప్రదర్శించి సెహభాష్ అనిపించుకొంటారు. అయితే నిజ జీవితంలో కోర్టు బోనులో నించో వలసి రావడం ఎవరికైనా సంకట ప్రాయమే. ఇంతకాలం హీరోయిన్ రోజా కోర్టు పక్షిలా తరచూ వార్తల్లోకి ఎక్కిన విధంగానే ఇప్పుడు రంభ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుంది. తాజాగా చెన్నై హైకోర్టు రంభను సైదాపేట కోర్టులో

చెల్లని చెక్కుల చిక్కుల్లో తార

హాజరు కావాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేసింది. రంభ బకాయిదారునికి జారీ చేసిన చెక్కులకు ఆమె ఖాతాలో నిధులు లేవని బ్యాంకు తిప్పి పంపడంతో రుణ దాత కోర్టు కెక్కాడు. దీంతో జనవరి 27తేది రంభ కోర్టుకు హాజరయ్యింది. చెన్నైకు చెందిన సెవెంత్ ఛానల్ సంస్థ అధిపతి మాణిక్ నారాయణన్ నుంచి రంభ 75 లక్షల రూపాయలు అప్పు తీసుకొంది. దానిని తిరిగి చెల్లించే క్రమంలో ఆ మొత్తానికి గాను మూడు చెక్కులు ఇచ్చింది. కానీ అవి తిరిగి రావడంతో మాణిక్ కోర్టుకు ఎక్కాడు. అప్పులు తీర్చను రంభకు ఇటు తెలుగు, అటు తమిళ చిత్రాలలో ఛాన్సులు లేవు.

జీవితం 'సుస్మిత'ం

నటిగా పలు పాత్రలు పోషించినా మనసును కదిలించేవి, కలకాలం హృదయంలో స్థానం సంపాదించుకునేవి చాలాకొద్దే. సుస్మితాసేన్ తన నట జీవితంలో 'చింగారీ' సినిమా అగ్రస్థానం అలంకరిస్తుందంటుంది. పాత్ర పరంగా గ్రామీణ నేపథ్యం కన్పడడానికి వీలైనంత ఎఫెక్ట్ రావడానికి కాటుక, జాన్సన్ బేబి ఆయిల్ వగైరాలన్నీ ఒంటి మీద గంటల తరబడి వంపుకోవడం జరిగింది. ఒక రకంగా ఆ మేకప్‌తో బయటకు రావడానికే

చింగారీ చిత్రంతో

మొదట్లో భయపడ్డా. కానీ రానురాను అలవాటై పోయింది. షూటింగ్ అయిపోయి, మేకప్ తుడిచేసుకున్నా ఈ పాత్రకు చెందిన భావోద్వేగం నుంచి బయటకు రాలేక పోయా. ఈ తరహా భావన మునుపెన్నడూ నా చలన చిత్ర జీవితంలో జరగలేదు. చింగారీలోని బసంతి పాత్ర నుంచి బాహ్య లోకంలోకి రావడానికి చాలా కసరత్తు చేయాల్సి వచ్చింది. అంతగా హత్తుకపోయిందా పాత్ర. ముఖ్యంగా పతాక సన్నివేశాల చిత్రీకరణప్పుడు పరిస్థితి ఇంకా తీవ్రంగా వుండేది. అన్నట్లు చింగారీ చిత్రంలో సుస్మితాసేన్ కరుడుగట్టిన సెక్స్ వర్కర్ పాత్రను పోషిస్తుంది.

జలమే దివ్య ఔషధం

అప్పుడెప్పుడో మయూరి చిత్రంలో నటించి ఆంధ్ర ప్రేక్షకుల అభిమానం పొందిన సుధాచంద్రన్ వయస్సు మీద పడుతున్నా నవనవలాడుతూ కనిపిస్తోంది. హిందీ సీరియల్స్‌లో యమ బిజీగా వున్న ఆమెను సౌందర్యానికి సీక్రెట్ ఏమిటంటే; అమ్మాయిలంతా తమ మేని సౌందర్యం కోసం మార్కెట్లో దొరికే రక రకాల క్రీములు, ఫేషియల్స్ ఉపయోగిస్తూ కసరత్తులు చేస్తున్నారు. రోజూ ఉదయాన్నే నేను కనీసం 9 గ్లాసుల నీళ్లు తాగుతాను.

సుధాచంద్రన్

సాయంకాలం ఏమున్నా లేకున్నా నాలుగు గ్లాసుల నీరు తప్పని సరిగా తీసుకొంటాను. నీళ్లు బాగా తాగితే వ్యర్థ పదార్థాలు బయటకు పంపగలుగుతాం. శరీరం కాంతులీనుతూ వుంటుంది. ఇక వెలుపలి ప్రదేశాలకెళ్లి ఇంటికొచ్చామా... తప్పనిసరిగా ముఖాన్ని చల్లటి నీళ్లతో కడగాలి. ప్రతిరోజూ రెండు పూటలు స్నానం చేస్తే ఆరోగ్యంగా వుండొచ్చు. జలం పరమౌషధం. ఈ విషయాన్ని ఆడవాళ్లు మర్చిపోతున్నారంది. ఖర్చేమీ లేకుండా కారు చౌకగా దొరికే మంచినీటితో అందం మరింత ఇనుమడిస్తుందని నాట్య మయూరి చెబుతున్న సలహా విందామా!

ముసలి హీరోయిన్

ఆంగ్ల చిత్రం బేసిక్ ఇన్‌స్టింక్ట్ చిత్రంలో నటించిన షరాన్‌స్టోన్‌కు ప్రస్తుతం 47 ఏళ్లు. అయినా ఆమె అందం చెక్కు చెదరలేదు. ఆమె మళ్లీ నటించిన బేస్ ఇన్‌స్టింక్ట్ -2 చిత్రం విడుదలకు సిద్ధంగా వుంది. ఇంకెన్నాళ్లు హీరోయిన్‌గా కొనసాగుతారంటే 60 ఏళ్లు దాటిన వారు కూడా నిత్య యవ్వనులుగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నారు. నేను మాత్రం జీవితం, వృత్తిలో వస్తున్న మార్పుల్ని ఆస్వాదిస్తున్నాను. వాస్తవం చెప్పాలంటే 40 ఏళ్ల వరకు నాలో అందం లిగి సడలలేదు. నాలుగేళ్ల క్రితం మెదడులో సరాలు దిట్టాయి. బతకడం కష్టమన్నారు. ఆరోగ్యం కుదుట పడిన తర్వాత నుంది వ్యాయామం, యోగా క్రమం తప్పకుండా చేస్తున్నాను. భర్తను సర్దుక పదిలేశాను. అయితే మనసుతో సహజీవనం చేస్తున్నానంటుంది. బేస్ ఇన్‌స్టింక్ట్ -2 విడుదల తర్వాత ఆమె మళ్లీ బిజీ కావచ్చుంటున్నారు.

"సరదా... సరదాగా...." చూడొచ్చు

"బుల్లి నడుము లేదని బాధ పడకు, బెంగపడకు, ఒళ్లు పెరుగుతుందని దిగులు పడకు, గుబులు పడకు, అందమంతా ప్రోగు చేసి ఆడదాన్ని సృష్టించేసి గాలి కొదిలేశాడు బ్రహ్మదేవుడు, అందాలన్నీ తరగకుండా కొలతలన్నీ మారకుండా నేర్పుతాను టిప్స్ బోలెడు"- ఇలా సాగే ఈ పాటలో అతను చెప్పే టిప్స్ వినోదాన్ని స్ఫురింప జేస్తూ ఖుషీ ఖుషీగా సాగుతాయి "సరదా... సరదాగా" చిత్రంలో. ఈ పాట ఒక ఖరీదైన బ్యూటీపార్లర్‌లో వినిపిస్తుంది. అందమైన అమ్మాయిలు మరింత అందంగా తయారవడానికి, అందంగా లేనివాళ్లు అందంగా కనిపించడానికి, అందంగా లేనివాళ్లు నాజూకుగా మారడానికి ఆ బ్యూటీపార్లర్లకు వస్తుంటారు. అలాంటి వారిలో సమ్మకాన్ని పెంచటానికి వారిలో ఉత్సాహాన్ని నింపటానికి చకచకా అందరితో కలివిడిగా తిరుగుతూ ఆలీ అనే కుర్రవాడు ఈ పాట విసురుతాడు. ఈ బ్యూటీపార్లర్‌ను హీరోలు రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్‌లు కలిసి నడుపుతుంటారు. ఇక ఆలీ ఈ పార్లర్‌లో అసిస్టెంటుగా పనిచేస్తుంటాడు.

ఒక అబద్ధం చెప్తే దాన్నుంచి తప్పించుకునేందుకు ఎన్నో అబద్ధాలు ఆడాల్సి

చిత్ర సమీక్ష

గిద్దలూరుగోపాలరావు

వస్తుంది అంటూ చెప్పే అంశం మీద ఈ చిత్రం కథ ఆధారపడుతుంది. ఈ కథలో మూడు ప్రేమజంటలున్నాయి. రాజేంద్ర ప్రసాద్, రుతిక ఒక జంట. శ్రీకాంత్, సింధు తులాని మరో జంట. శివబాలాజీ, ప్రణతి మూడో జంట. వీళ్ల మధ్య అబద్ధం సృష్టిస్తాడు ఆలీ. తన బాస్ శ్రీకాంత్‌కి వేరే అమ్మాయితో పెళ్లయిందని శ్రీకాంత్ అంటే ఇష్టపడే సింధుతులానీతో ఆలీ అబద్ధం చెప్తాడు. అతని భార్య పేరు మాయ అని కూడా చెప్తాడు. అసలు ఆ పాత్రే లేదు. ప్రణతి అనే అమ్మాయితో రాజేంద్రప్రసాద్ ఒక పార్కులో డ్యాన్స్ చేస్తుంటాడు. అది చూసిన రాజేంద్ర ప్రసాద్ ప్రియురాలు రుతిక అతన్ని అనుమానిస్తుంది. ప్రణతిని ప్రేమిస్తున్న శివ బాలాజీ కూడా రాజేంద్రప్రసాద్‌తో డ్యాన్స్ చేస్తుండటం చూసి అనుమానిస్తాడు. రాజేంద్రప్రసాద్‌ను అనుమానించిన అతని భార్య రుతిక అతనికి విడాకులిచ్చేందుకు ప్రయత్నిస్తుంది. అంతేకాదు రాజేంద్రప్రసాద్‌కు బుద్ధి చెప్పేందుకు రుతిక ప్రక్కింటి బ్రహ్మానందంతో ప్రేమ కలాపాలు జరుపుతుంది. తన ప్రియురాలు ప్రణతిని అనుమానించిన శివబాలాజీ మరో అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు ప్రయత్నిస్తాడు.

కొరవ 11వ పేజీలో

అలివేణి కరీనా

బాలీవుడ్‌లో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకొనే కరీనా కపూర్ ఈ మధ్య కురుల మీద తెగ ప్రేమ చూపిస్తోంది. షూటింగ్ లేనప్పుడు నూనె పెట్టుకొని దువ్వుకుంటూ కనిపిస్తోంది. ఎవరైనా కాస్త మంచి జుట్టున్న వాళ్లు కనిపిస్తే చాలు మీరు ఏ షాంపూ వాడుతున్నారు. ఏం చేస్తే జుట్టు బాగా పెరుగుతుందని... ఆపి మరీ ఆరాలు తీస్తోందట. ఇంతకూ కురుల మీద కరీనాకు హఠాత్తుగా ఇంత ప్రేమ ఎందుకు పుట్టిందోనని మీరు కూడా బుర్ర గోక్కుంటున్నారా? మరేం లేదండీ తెరమీద కేవలం గ్లామర్... గ్లామర్ అంటూ అందాలు ఆరబోసినంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం లేదు. ఫెర్ఫార్మెన్స్ వున్న పాత్రల్లో నటించాలని అమ్మడు ఈ మధ్య కంకణం కట్టుకొంది. ఆమె సంకల్పం చూసి మురిసిన విశాల్ భరద్వాజ్ తను రూపొందిస్తున్న 'ఒథెల్లో' చిత్రంలో ఆమెకు బ్రహ్మాండమైన క్యారెక్టర్ ఇచ్చాడు. ఈ పాత్రలో నటించా

కొరవ 11వ పేజీలో

వారఫలాలు

తేది 11-2-2006 నుంచి 17-2-2006 వరకు మీనంలో రాహువు; వృషభంలో కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో కేతువు; తులలో గురువు; ధనుస్సులో శుక్రుడు; మకరంలో రవి; కుంభంలో 12తేది నుంచి రవి, బుధులు; కర్కాటక, శని, సింహ రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

పనులు అనుకూలంగా జరిగినా కొద్ది ఆటంకాలుంటాయి. ఆర్థికంగా బాగుండి, వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ సభ్యుల సహాయంతో కొత్త పనులు చేపడతారు. ఆకస్మిక వస్తు, ధన లాభాలుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. పెట్టుబడులు, షేర్ల మీద లాభాలుంటాయి. కొత్త పరిచయాలు, శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రావలసిన బాకీలు కొంతవరకు అందుతాయి. అవివాహితులకు, నిరుద్యోగులకు అవకాశాలుంటాయి. కండరాలు, నరాల బాధలుంటాయి. విద్యా ప్రగతి బాగుంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

అనుకోని చిన్న సమస్యలున్నా సర్దుబాటవుతాయి. వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆదాయం బాగుంటుంది. పెట్టుబడులు, షేర్లలో సామాన్య లాభాలుంటాయి.కుటుంబ సౌఖ్యముంటుంది. పిల్లల కొరకు ఖర్చు ఎక్కువగా వుంటుంది. అనుకున్న పనులు సవ్యంగా నిదానంగా జరుగుతాయి. కుటుంబ సభ్యులకు కొద్ది అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగావకాశాలు, కొత్త వ్యాపార ప్రయత్నాలు ఆలస్యమవుతాయి. విద్య విషయంలో శ్రద్ధ అవసరం.ప్రముఖులతో పరిచయాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

పెండింగ్‌లోని పనులు ముందుకు సాగుతాయి. వారాంతంలో శుభవార్త వింటారు. శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రభుత్వం, అధికారుల దగ్గర మంచి పలుకుబడితో పనులు సాగిస్తారు. ఇతరులకు ఆర్థికంగా, మాట రూపంలో సహాయపడతారు. షేర్లు, పెట్టుబడులపై లాభాలుంటాయి. అనుకోని అవసరాలు ఏర్పడి దబ్బు సర్దుబాటవుతుంది. వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలలో అనుకూలత వుంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

పనులు జరగడంలో గత వారం కంటే కొంచెం మెరుగుగా వుంటుంది. ప్రభుత్వ పరంగా జరగాల్సిన పనులు, ఆస్తి వ్యవహారాలలో కాలయాపన జరుగుతుంది. ఆర్థికస్థితి కూడా సామాన్యంగానే వుండుంది. పలుకుబడి గల వ్యక్తుల సహాయం లభిస్తుంది. ఉద్యోగులకు పని ఒత్తిడి, అధికారుల ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి అవకాశాలు సామాన్యంగా వుంటాయి. సన్నిహితులతో, బంధువులతో విభేదాలుంటాయి. ఉదర, శ్వాసకోశ రుగ్మతలుంటాయి. శుభకార్యాలలోపాల్గొంటారు. కోర్టు కేసులు, పెట్టుబడులలో జాగ్రత్త అవసరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆదాయం బాగుంటుంది. అనవసర ఖర్చుల బెడద తప్పదు. పనులు జరగడంలో ఆలస్య ముంటుంది. అధికారులు, వుద్యోగులతో విభేదాలుంటాయి. కొత్త వ్యాపారాలకు, కాంట్రాక్టులకు అవకాశాలు బాగుంటాయి. ప్రముఖులు, బంధువుల సహాయం అర్థిస్తారు. పెట్టుబడి, షేర్ల రంగాలలో లాభ లుంటాయి. కుటుంబంలో నిర్ణయాలు తీసుకొనే విషయంలో తేడాలుంటాయి. రావలసిన బాకీలు అందుబాటులోకి వస్తాయి. విద్యాప్రగతికై మరింత కృషి అవసరం. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

ఆర్థిక స్థితి బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలలో రాబడి పెరుగుతుంది. అధికారుల వల్ల సమస్యలు, ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో శ్రమ వుంటుంది. బంధువులతో అనవసర విభేదాలుంటాయి. స్థిరాస్తులు, షేర్ల మీద లాభాలుంటాయి. కోర్టు కేసులు ఇబ్బంది కల్గిస్తాయి. అనుకున్న పనులు ప్రయత్నంతో గాని పూర్తి కావు. శుభకార్యాలలో పాల్గొంటారు. విద్యార్థులకు విద్యాప్రగతి,నిరుద్యోగులకు ప్రయివేటు రంగంలో అవకాశాలుంటాయి. దూరపు బంధువులను కలుస్తారు. స్థాన మార్పు, ప్రయాణాలుంటాయి.

పంచాంగం

ముహూర్తాలు

15తేది బుధవారం రాత్రి 1.37 గంటలలోగా ధనుర్లగ్నాన గృహ ప్రవేశ, వివాహాలు. 16తేది గురువారం ఉదయం 9.32 నుంచి 11.08గంటలలోగా ఉత్తరయుక్త మేష లగ్నాన గృహారంభ, వ్యాపార, వివాహాలు. 17తేది శుక్రవారం ఉదయం 9.28 నుంచి 10.30గంటలలోగా గృహారంభ, వివాహ, వ్యాపార ముహూర్తాలున్నాయి.

ఫిబ్రవరి తిథులు

మాఘ శుద్ధ

11 శని చతుర్థశి పూర్తిగా
12 ఆది చతుర్థశి ఉ.7.30గం.లవరకు
13 సోమ పూర్ణిమ ఉ.9.27గం.ల వరకు
14 మంగళ పాడ్యమి ప.11.35గం.లవరకు
15 బుధ విదియ ప.1.45గం.ల వరకు
16 గురు తదియ ప.3.43గం.లవరకు
17 శుక్ర చతుర్థి సా.5.20గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

కుటుంబ సమస్యలు ఏర్పడినా అధిగమిస్తారు. ఆదాయం బాగుంటుంది. అనవసర ఖర్చులు కూడా పెరుగుతాయి. శుభకార్యాలలో పాల్గొనడం, దూర ప్రయాణాలు, వస్తు నష్టం వుంటుంది. అనవసర పనులలో జోక్యం చేసుకొని వివాదాస్పదమయ్యే సూచనలున్నాయి. షేర్లు, పెట్టుబడి రంగాలలో లాభాలు, వ్యాపార ప్రారంభ యత్నాలు జరుగుతాయి. సొంత పనులైనా జాగ్రత్తగా నిర్వహించాలి. అధికారులతో విభేదాలు రాకుండా జాగ్రత్త పడాలి. రుణ సమస్యలు కొంత వరకు తీరుతాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. సత్కార్యాలలో పాల్గొనడం, ప్రముఖుల పరిచయాలుంటాయి.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగుండి, తలపెట్టిన పనులు పూర్తి చేస్తారు. అయితే భయం దోళనలు ఎక్కువగా వుంటాయి. అధికారులు, కుటుంబ సభ్యులతో వంతాలు, పట్టింపులకు పోకుండా జాగ్రత్తపడి సమస్యలను సర్దుబాటు చేసుకొంటారు. అప్పుల సమస్యలు సర్దుబాటు చేస్తారు. వాహనాలు, కొత్త వస్తువులు కొంటారు. ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అధికారంలో వున్న వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. వారాంతంలో శుభ వార్తలు వింటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆదాయం ఫరవాలేదనిపిస్తుంది. కాని అవసరాలకు దబ్బు సహాయం పొంది పనులు జరువుకొంటారు. అనవసర ప్రయాణాలు నష్టపరుస్తాయి. సన్నిహితుల వల్ల చికాకులు, మనోబాధ వుంటుంది. ఉదర కోశ అనారోగ్య బాధలుంటాయి. శుభ కార్యాలలో పాల్గొంటారు. వ్యాపార వృద్ధికి కొత్త ప్రయత్నాలు చేస్తారు. కుటుంబ వ్యక్తులతో, బంధువులలో గల పేచీలు సర్దుబాటవుతాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. రావలసిన బాకీలకై పలుకుబడితో ప్రయత్నాలు చేస్తే ప్రయోజనం కల్గుతుంది. ప్రముఖులను కలుసుకోవడం, శుభకార్య ప్రయత్నాలు చేయడం వుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

విసర్జకావయవాల రుగ్మతలుంటాయి. ఆర్థిక వ్యవహారాలలో లాభసాటిగా వుండి ఆదాయం పెరుగుతుంది. అధికార వర్గాల, ప్రభుత్వం యొక్క సహకారం బాగుండి పనులు సానుకూలమవుతాయి. రుణాలు, హామీలు ఇవ్వడం చేయవద్దు. ఇరుగుపొరుగులతో ఇరుక్కొనే సూచనలున్నాయి. శుభకార్యాలలో పాల్గొని ఖర్చు పెరుగుతుంది. బంధువులను, ప్రముఖులను కలుసుకొంటారు. వాహన రిపేర్లు, వస్తునష్ట ముంటుంది. విద్యార్థులు జాగ్రత్తగా చదువుపై దృష్టి పెట్టాలి. దూరం నుంచి ఆహ్వానాలు అందుతాయి. పెండింగ్‌లో గల విభేదాలు, రుణాలు పర్యవసానమవుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆదాయం సామాన్యంగా వుంటుంది. ఆర్థికపరమైన సమస్యలుంటాయి. అయినా దబ్బు సర్దుబాటవుతుంది. ఉద్యోగులకు పని, అధికారుల ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. కుటుంబ వ్యక్తుల అనుకూలత, పనులు నిదానంగా జరగడం, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. దబ్బు వ్యవహారాలలో సర్దుబాటవుతాయి. ఉద్యోగ ప్రయత్నాలు, వ్యాపారాభివృద్ధికై చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉదరకోశ బాధలుంటాయి. కొత్త వస్తువులు, యంత్రాలు కొనడం జరుగుతుంది. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది. సన్నిహితులు, అల్పులతో గాని తగాదాలుంటాయి.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికపరంగా ఇబ్బందులుంటాయి. ఖర్చులు పెరిగి సమస్యలలో పడతారు. కుటుంబంలో, బంధువులతో విభేదాలుంటాయి. ప్రభుత్వ పరంగా జరగవలసిన పనులలో ఆలస్యం కలుగుతుంది. కోపతాపాలకు, వివాదాలకు దూరంగా వుండాలి. నిరుద్యోగులకు చిన్న చిన్న అవకాశాలుంటాయి. పెట్టుబడులు, స్పెక్యులేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించాలి. శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబ సభ్యులకు, మీకు ఆరోగ్యం సరిగా వుండదు. ప్రయాణాలు ప్రయోజనమును కల్గించవు.

ఒరిజినల్ జాతి రాళ్ళు లభించును. చిరంజీవి డైమండ్స్, గిడ్డంగివీధి, చిన్నబజార్, నెల్లూరు.ఫోన్: 2332308

జనవాణి

3వ పేజీ కొరవ

కాకుండా చూడవలసిన బాధ్యత దేవాదాయ ధర్మాదాయ శాఖ, వక్ఫ్‌బోర్డు అధికారులపై వుంది.

హైదరాబాద్ ప్రొ॥నాగరాజారావు

గూడూరు డ్రైనేజీల తీరు మారదా?

జిల్లాలోనే పెద్ద డివిజన్‌గా పేరొందిన గూడూరు పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యిందనాలి. ప్రతి వార్డులో కౌన్సిలర్లు పనిగట్టుకొని సిమెంటు రోడ్డయితే వేయించగలిగారు. కాని ప్రక్కన మురికి కాలువలు కట్టించలేక పోయారు. మునిసిపల్ ఆఫీసు ప్రక్కన కూడా మురికి కాలువలు లేవు. దీనివల్ల దోమలు, పందుల విజృంభణతో పలువురు రోగగ్రస్తులవుతున్నారు. మునిసిపల్ కొత్త పాలకవర్గమైనా డ్రైనేజీల నిర్మాణానికి శ్రద్ధ చూపాలి.

గూడూరు సిహెచ్ సురేష్‌బాబు

జమీన్‌రైతు ప్రజల పక్షం

నేను 'జమీన్‌రైతు'కు 'కళారాణి - చంద్రికారాణి' కేసు ముందు నుంచే పాఠకుడిని. మొదటి నుంచి పత్రిక అవినీతి, అక్రమాలను నిర్భయంగా బయట పెడుతుంది. జైఆంధ్రా వుద్యమ సమయంలో జ.రై. చూపిన నిర్భీతి మరువరానిది. ఎన్నికల సమయంలో పత్రిక వ్రాసే సమీక్షలు మళ్లీ మళ్లీ చదవాలనిపిస్తాయి. ముందుగానే ప్రకటించే ఫలితాలు అబ్బుర పరుస్తాయి. పాతికేళ్ల క్రితం 'జమీన్‌రైతు'కు ఇప్పటికీ తేడా లేదు. పత్రిక ఎప్పుడూ ప్రజా పక్షమే.

కోవూరు టి.కోటేశ్వరరావు

నివాళి

జనవరి 23తేదీన దివంగతులైన ఏనుగ అనంతపద్మనాభరెడ్డి మరణవార్త నన్నెంతగానో కలచివేసింది. ఆయన బెంగుళూరు నగరవాసిగా వున్నప్పటికినీ నెల్లూరు జిల్లాపై మమకారాన్ని, ఆదరభావాన్నీ చివర వరకూ తమ హృదయంలో పదిల పరచుకొన్నవారు. నెల్లూరు శ్రీరామకృష్ణ సేవా సమితికి ఆప్తులు. భూరి విరాళ దాతలు. వారి కుటుంబానికి మా సంస్థ తరపున సానుభూతి.

నెల్లూరు శారదాకుమార్

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

దిగజారి పోతున్నదో అర్థమవుతుంది. ఈ పార్టీని ఉపద్రవాన్నుండి రక్షించడానికి ఏతన్నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య విచ్చేసి వున్నాడట.

అవి - ఇవి

ఉదయగిరి లేడీ డాక్టరు

వున్న లేడీ డాక్టరు నెల్లూరుకు మార్చబడిందని, స్త్రీలు ఇబ్బందిపడి పోతున్నారని ఉదయగిరి నుంచి పల్లెకొండ ఓబయ్య, రంతుజాని గారలు టెలిగ్రాముల ద్వారా ఆందోళన వ్యక్తం జేస్తున్నారు.

అచ్చటకు మరొక లేడీ డాక్టరునైనా వెంటనే నియమించవలసిందిగా జిల్లా డాక్టరు గారిని కోరుతున్నాము.

నెల్లూరు బజారు

పాత మొ॥లు పుట్టి 1కి రూ.273-0-0
కొత్త మొ॥లు పుట్టి 1కి రూ.218-0-0
పాత జి.వి. 24 పుట్టి 1కి రూ.260-0-0
కొత్త జి.వి. 24 పుట్టి 1కి రూ.235-0-0

– విమర్శకుడు

తెలుసుకోండి

* ఇండియాలో స్వాతంత్ర్య ప్రాప్తి కాలం నాటికి 3,324 తంతి కార్యాలయాలు వుండగా, ఇప్పుడు 5వేల కార్యాలయాలు వున్నాయి. రైల్వేల నిమిత్తం, ఇరిగేషను ప్రాజెక్టు ప్రాంతాల నిమిత్తం 4వేల తంతి కార్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.

* 1947, 1951వ సంవత్సరాల మధ్య పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య నూటికి 30 నుంచి 40 వరకు పెరిగింది. ఇటీవల అట్టి విద్యార్థుల సంఖ్య నూటికి 50 వంతులు పెరిగింది.

* 1950లో ఇండియాలో 2లక్షలు 70వేల టన్నుల అమ్మోనియం సల్ఫేటు ఖర్చు కాగా, 1955లో 6లక్షల టన్నులు ఖర్చు అయ్యింది.

* 1955 ద్వితీయార్ధ భాగములో ఇండియా 78,800 టన్నుల పెట్రోలు, 1,23,000 టన్నుల కొలిమి నూనె ఎగుమతి చేసింది. పాకిస్తాన్, బర్మా, ఫిలిప్పీన్లు, ఆస్ట్రేలియా, సిలన్లు దిగుమతి చేసుకొన్నాయి.

* దేశంలో వున్న 19 పెట్రోలు యంత్రాగారాలలోనూ 12 యంత్రాగారాలు ఉత్తరప్రదేశ్‌లో వున్నాయి.

* ఇండియాలో ఏటా 60వేల టన్నుల జీడిపప్పు ఉత్పత్తి అవుతున్నది. జీడిపప్పు ఎగుమతి వ్యాపారంలో ఇండియాదే అగ్రస్థానం. ఇండియాలో ఉత్పత్తి అయ్యే జీడిపప్పు నూటికి 75 వంతుల జీడిపప్పును అమెరికా, బ్రిటన్లు దిగుమతి చేసుకొంటున్నాయి.

* దేశ విభజన జరిగిన నాటికి తంతి తపాలా శాఖ ఆస్తుల విలువ 33 కోట్లు వుంది; ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించిన నాటికి ఆస్తి విలువ 50 కోట్లకు పెరిగింది; పంచవర్ష ప్రణాళిక అంతంలోగా తంతి తపాలా శాఖ ఆస్తుల విలువ 92 కోట్లకు పెరుగగలదని అంచనా.

జిల్లా వార్త
వెంకటరమణ విలాస్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354


రొట్టెల పండుగ

4వ పేజీ తొరవ

అయితే బారాషహీద్ల మీద వున్న విపరీతమైన నమ్మకంతో పలువురు దాతలు ఏర్పాటు చేసే మంచినీటి కేంద్రాలు, ఉచిత భోజన సౌకర్యాలతో సామాన్య మధ్య తరగతి ప్రజల ప్రధాన సమస్యలు తీరిపోతాయి. రొట్టెల పండుగ కమిటీ పేరిట ఏర్పాటు చేసిన కమిటీలోని సభ్యులకు అంగళ్లపాట పెట్టి దఖ్ఖులు తినడం అలవాటు. ఈసారి కమిటీ అలా చేయకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే బాగుంటుంది. సిటీ బస్సులు, ఆటోల వాళ్లు ఛార్జీల పేరిట ప్రజలను దోచుకోకుండా రవాణాశాఖ, ఆకతాయిలు, దొంగల నుంచి మహిళలను రక్షించే బాధ్యతలు పోలీసు శాఖ స్వీకరిస్తే రొట్టెల పండుగ సుఖాంతమవుతుంది.

కవిత్రయ జయంతులు

వర్ధమాన సమాజం, తిక్కవరపు రామరెడ్డి కవిత్రయ జయంతి సంఘం నేతృత్వంలో కవిత్రయ జయంత్యుత్సవాలు 11, 12, 13తేదీలలో టౌన్‌హాల్‌లో జరుగుతాయి. 11తేది నన్నయ జయంతిని సీనియర్ న్యాయవాది పి.వి.రమణారెడ్డి ప్రారంభిస్తారు. సడ్డా సుందరరామరెడ్డి ఆంధ్రమహాభారత అవతరణంపై మాట్లాడి, కవిత్రయ అవార్డును స్వీకరిస్తారు. ఈ సందర్భంగా కవి దోనిపర్తి రమణయ్యను ప్రత్యేకంగా సన్మానిస్తారు. 12తేది ఎర్రాప్రెగడ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ వి.బి.సాయికృష్ణ యాచేంద్ర మహా భారత సంగీత గేయధార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 13తేది తిక్కన జయంతిని పురస్కరించుకొని జరిగే సభకు జెవి రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా సర్వోదయ కాలేజి తెలుగు లెక్చరర్ ఎం.గిరిజ తిక్కన భారత విశేషాలు చెప్పి కవిత్రయ అవార్డు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా సాహితీవేత్త డాక్టర్ గాదిరాజు వెంకట సుబ్రహ్మణ్యంను సన్మానిస్తారు. సాహిత్యాభిమానులను ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు నిర్వాహకులు.



నెల్లూరు ఎల్ఐసి వుద్యోగి రూపవతి, టిటిడిలో పని చేసే ఉపేంద్రల వివాహం ఫిబ్రవరి 3తేది ఏసినగర్‌లో బిసికెసి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

హెల్మెట్ కొనుక్కోక తప్పేట్లు లేదు!

మార్చి మొదటి వారం నుంచి కార్పొరేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాలను నడిపేవారు విధిగా హెల్మెట్లు వాడాలని హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు పోలీసు, రవాణా శాఖలో ఉత్సాహాన్ని నింపాయి. ఆదేశాల అమలుకు ముందు, ప్రజలను వీటి వాడకం విషయమై చైతన్య పర్చడం, హెల్మెట్లు అందుబాటులో వుంచడం వంటి చర్యలు తీసుకోవడం మాని అప్పుడే పెనాల్టీలు విధించడం మొదలెట్టారు. దీంతో ప్రజలు బెంబేలెత్తిపోయి పనికిమాలిన హెల్మెట్లు కొనేస్తున్నారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు, రవాణాశాఖ అధికారులు పోటీలు పడి రోడ్లలో నిలబడి వాహన చోదకులను దోచుకోవడం మొదలెట్టారు. వాహనాల్లో వెళ్తూ సెల్‌ఫోన్లలో మాట్లాడే కొంతమందిని గుర్తించి ఇప్పటికే 500 రూపాయలు వరకు జరిమానా విధించారు. వెయ్యి రూపాయల వరకు దీన్ని పెంచుతామంటున్నారు. 6, 7 తేదీల్లో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవ్ చేస్తున్న 150 మందిపై కేసులు నమోదు చేశారు. హెల్మెట్లు ద్విచక్ర వాహన చోదకులకు అవసరం. ఇవి మార్కెట్‌లో విరివిగా దొరికేట్లు చూడాలి. ఇదంతా మాకు సంబంధం లేదు. హైకోర్టు ఆదేశాలే ముఖ్యమని రవాణాధికారి మోహన్ ప్రకటించడం దివాలాకోరుతనం. హెల్మెట్లు వాడకం, సెల్‌ఫోన్లలో మాట్లాడే విషయమై ముందు ప్రజల్లో చైతన్యం కల్గించడం పోలీసు, రవాణా శాఖాధికారుల కర్తవ్యమని గుర్తించడం మంచిది. హెల్మెట్లు కోసం ప్రతి వాహనదారుడు ఈనెల 500 రూపాయలు నుంచి 1500 వరకు ఖర్చు చేయక తప్పదు.

ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు వెంగళరావు నగర్‌లోని వున్నత పాఠశాలలో కృష్ణ సాయి సేవా సమితి నేతృత్వంలో 5తేది ఉచిత వైద్య శిబిరం జరిగింది. శిబిరంలో సామ్రాట్ క్లినిక్ అధినేత డాక్టర్ ఎం.సుధాకర్, చిన్న పిల్లల డాక్టర్ పి.రవీంద్రబాబు, గైనకాలజిస్ట్ వీరమ్మ, కీళ్లు, ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ మురళీకృష్ణ పాల్గొని 586 మంది రోగులను పరీక్షించారు. మందులను చిన్ని కెమ్ ఫార్మాసూటికల్స్ అధినేత సి.సి.రత్నం అందించారు. 30వ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణా వెంకయ్య, సేవా సమితి అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్పీ గారు

4వ పేజీ తొరవ

సఫలం కాలేదు. మాజీ డిఐజి, బిజెపి నాయకుడు బాలకొండయ్య ఇంట్లో దొంగలు పడిన విషయంలో ఎస్పీ సరిగ్గా స్పందించలేదని ఆయన డిజిపి స్వర్ణజిత్‌సేన్ ద్వారా బదిలీ చేయించ చూశారు. కాని కొందరు ఎమ్మెల్యేలు అడ్డుపడి ఎస్పీ బదిలీని ఆపారు. శివధర్‌రెడ్డి పోలీసు సిబ్బంది సంక్షేమానికి మాత్రం బాగా కృషి చేశారు. నెల్లూరు, కావలి పోలీస్ క్వార్టర్లలో నీళ్ల సమస్య తీర్చారు. పోలీసు కుటుంబాల కోసం అంబులెన్స్, లైబ్రరీ ఏర్పాటు చేయించారు. విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియాలు, వుద్యోగాలు, వారి పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపేవారు. మూలాపేట పోలీస్ క్వార్టర్ల వద్ద సిమెంటు రోడ్డు వేయించారు. శివ ధర్‌రెడ్డిపై వ్యక్తిగతంగా అవినీతి ఆరోపణలు సైతం లేవు.

పశువుల వధ

5వ పేజీ తొరవ

దలు లభిస్తుండడంతో పోలీసులంటే భయం బొత్తిగా లేకపోతోంది. ఇప్పటికైనా పోలీసులు కఠినంగా వ్యవహరించి ఈ దుర్మార్గ ప్రవృత్తికి అడ్డుకట్టలు వెయ్యకపోతే రైతు జీవ ధనం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదముంది.

నవోదయలో నూతన పరీక్షా విధానం

జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు ఈ ఏడాది నూతన విధానం ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ ఎన్.ఉమామహేశ్వరరావు చెప్పారు. ఇంటెలిజెంట్ క్యారెక్టర్ రికగ్నైజేషన్, ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నైజేషన్ పత్రాన్ని ఉపయోగించుకొనే విధానం ఇందులో ప్రధానమైనదన్నారు. నెల్లూరు, కావలి, గూడూరు డివిజన్‌ల ఉప విద్యాశాఖాధికారులు, జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, సంబంధిత హెడ్మాస్టర్లతో పాటు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులందరికీ హాల్‌టిక్కెట్‌తో పాటే ఈ విషయమై సూచనలు పంపామన్నారు. ప్రతి విద్యార్థి ఈ పత్రాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని పరీక్షకు హాజరు కావాలని కోరారు.

వవ్వేరు బ్యాంక్‌లో షఫీ

రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాకరమైన వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంక్‌లో కోఆప్షన్ మెంబర్‌గా సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త షేక్ షఫీని నియమించారు. షేక్ షఫీ కుటుంబం మొత్తం అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధనరెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే నమ్మిన బంట్లు. షఫీ అన్న షాహుల్ ఎంపిటీసిగా, మండల వివ్‌గా పనిచేస్తున్నారు. వీరి కుటుంబానికే చెందిన షేక్ అల్లాబక్ష పిసిసి సభ్యులుగా కొనసాగుతున్నారు. తన ఎంపిక పట్ల షఫీ ఆనందం వ్యక్తం చేస్తూ వవ్వేరు బ్యాంక్ పరిధిలో గల ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి సహకరిస్తానన్నారు.

కరీనా

9వ పేజీ తొరవ

లంటే పొదవాటి జుట్టుంటే సహజంగా వుంటుందనే కండిషన్ కూడా పెట్టాడట. అప్పటి నుంచి కరీనాకు ఈ ప్రయాస లన్నీనూ.

ఇక దర్శకత్వం చేయను

మన్మథ అనువాద చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన హీరో శింబు తమిళంలో నటించిన కోవిల్, మన్మథన్, తొట్టి జయ చిత్రాలు ఘన విజయం సాధించాయి. నటునిగా కొనసాగుతూనే 'వల్లవన్' చిత్రంతో దర్శకునిగా మారిన శింబు ఈ సినిమా విడుదల కాకమునుపే ఇక దర్శకత్వం బాధ్యతలు చేపట్టనంటున్నాడు. ఏమంటే ఇది నటించాల్సిన వయస్సు. హీరోగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించాల్సిన సమయం.



ఓజిలి మండలం కరబల్లపోలు గ్రామంలో రోడ్డు పనికి శంకుస్థాపన చేస్తున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ

నటన, దర్శకత్వం రెంటిపైనా దృష్టి సారించలేక పోతున్నాను. న్యాయం చేయలేక పోయాను. అందుకే ఈ చిరు విరామమంటున్నాడు.

దర్శకురాలిగా మారుతా!

తెలుగులో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన హీరోయిన్ మీరా జాస్మిన్ చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో ఉత్తమ నటి అవార్డు అందుకొంది. దీని తర్వాత మీరా మనసు మారినట్లుంది. నటిగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాను. ఇక ఆర్టిస్టుగా నాకు అంతకన్నా సాధించాల్సింది ఏముంటుంది? ఇప్పుడు ఎంచక్కా సినిమా అవకాశాలకైతే కొదవలేదు గానీ వ్యక్తిగతంగా నేను కూడా మరో అడుగు ముందుకెయ్యాలి. ఇంతకీ ఆ ముందడుగేమంటారా? ఈ పరిశ్రమలో నటన నుంచి మరో అడుగు ముందుకంటే నా దృష్టిలో దర్శకత్వమే. దానిచుట్టూ ప్రస్తుతం నా ఆలోచనలు తిరుగుతున్నాయి. ప్రముఖుల సలహాలు తీసుకొంటున్నానంది. ఏదెలావున్నా అందాల మీరా దర్శకత్వంలో జాస్మిన్ పరిమళాలను వెదజల్లుతానంటే వద్దనేదెవరు?

ఐశ్వర్య

9వ పేజీ కొరవ

కృతికి తగినట్లే అందం, అభినయ సామర్థ్యం మెండుగా వున్న తెలుగమ్మాయి అనే ఒకే అంశం కారణంగా తెలుగులో టాప్ హీరోయిన్ స్థాయికి ఎదగలేక పోయింది లయ. మనోహరం, ప్రేమించు, మిస్సమ్మ వంటి చిత్రాలు చూసినవాళ్లు లయ నటనను ప్రశంసించకుండా వుండలేరు. కానీ... లయ కెరీర్ లయబద్ధంగా సాగడం లేదు. తెలుగులో లయ, శివాజీ సరసన 'టాటా బిర్లా మధ్యలో లైలా' అనే సినిమాలోనే నటిస్తుంది. ఈ సినిమా కంటే ముందు 'దేవతలు' సినిమాలో 'అమ్మోరు' తరహా పాత్ర చేయమని ఆమెను అడిగారట. కాని లయ ఒప్పుకోలేదు. తెలుగు సినిమాలకు సంబంధించి తన నటనకుగాను మూడు నంది అవార్డులు తీసుకున్నానన్న తృప్తి మాత్రమే ఆమెకు మిగిలింది. ఆ మధ్య స్టార్ హీరో బాలకృష్ణ సరసన 'విజయేంద్రవర్మ' సినిమాలో నటించే అవకాశం వచ్చినపుడు ఆమె చాలా ఆనందపడింది. కాని ఈ సినిమా బాక్సాఫీసు వద్ద ఫెయిలయ్యింది. దీని తర్వాత మరే స్టార్ హీరో సరసన ఆమెకు అవకాశం రాలేదు. ఇక వస్తుందన్న ఆశ ఆమెలో వున్నట్లు కనిపించడం లేదు. దీంతో మళయాళ పరిశ్రమ వైపు ఆమె దృష్టి సారించింది. అక్కడ మమ్ముట్టి, మోహన్‌లాల్, జయరామ్, సురేష్‌గోపి వంటి హీరోలు అవకాశాలు యిస్తున్నారు. లయ ఇతర భాషా చిత్రాల వైపు వెళ్లడం బాధాకరం.

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

ఇదంతా ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిల మధ్య జరిగే అపార్థాల గోల. ఈ గోల చాలా సరదాగా సాగుతుంది. బాగా నవ్విస్తుంది.

ఈ ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురమ్మాయిల కళ్లు తెరిపించేందుకు ఒక అబద్ధపు మొబైల్ కోర్టు సృష్టించి, ఒక బస్సులో దాన్ని నడిపించి ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురమ్మాయిలను విచారించి, వారిలో ఏర్పడ్డ అనుమానాన్ని తొలగిస్తారు. ఈ విషయం సరదాగా సాగుతుంది. చివరన ముగ్గురు జంటలను కలపటంతో చిత్రం వినోదంగా ముగుస్తుంది.

ఈ కథను జనార్దన మహర్షి వ్రాశాడు. మాటలు కూడా ఆయనే వ్రాశాడు. కథలో ప్రతి అంశం సరదాగా సాగి బాగా ఆనందపరుస్తుంది. మాటలు కూడా సరదాగా సాగుతాయి. సంగీతం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బాధ్యతలు ఎస్వీ కృష్ణారెడ్డి వహించాడు. చిత్రం టైటిల్ వినోదాన్ని స్ఫురింపజేస్తూ, చిత్రాన్ని చూడాలనే భావన కలిగించేంత మురిపెంగా వుంది. స్వతహాగా మంచి హాస్య సన్నివేశాలను సృష్టించే కృష్ణారెడ్డి ఈ చిత్రంలోనూ ఆ పద్ధతి పాటించి కడుపుబ్బ నవ్వించాడు. శ్రమజీవుల అలసట తీరే విధంగా వినోదం పండించాడు. ఆయన పాటల సాహిత్యానికి రాగతాళాలతో కూర్చిన స్వరాలు మకరందాన్ని విందుగా అందిస్తాయి. అరుడ్‌కుమార్ ఫొటోగ్రఫీ హాస్య సన్నివేశాలను, నృత్యరీతులను ఆకర్షణీయం చేసింది.

హాస్యానికి మారుపేరైన బ్రహ్మానందం, ఆలీ, ఎమ్మెస్ నారాయణ, ఏవిఎస్, ధర్మవరపు, సునీల్, గుండు హనుమంతరావు, వీరి కళ్లు, నోరు, చిలిపి చేష్టలు చూస్తే చాలు చిత్రంలోని సరదా అంతా వీరిదేనా అనిపిస్తుంది. వీరి స్వరూప, స్వభావాలే సరదా సరదాగా రూపొందించిన చిత్రం. సంక్షిప్తంగా వారి పరిచయాన్ని ఇవ్వటం చిత్రానికి వన్నె తెచ్చింది.

అన్నిప్రముఖ కంపెనీల మందులు లభించును
వివేకా మెడికల్స్
పాగతోట, నెల్లూరు
ఫోన్: 2327691

No. PLG/NL/9-8/06

రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో....

ముఖ్యమంత్రి మనోభీష్టం నెరవేరేనా?

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. సాధారణంగా రాజ్యసభ ఎన్నికలు కొందరు సంపన్నుల రాజకీయ ముచ్చట




తీర్చడానికి; ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొనే అవకాశం లేని సీనియర్ నేతలకు పదవీ యోగం పట్టించడానికి మాత్రమే పరిమితమౌతూ వుంటాయి. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒకసారి రాజ్యసభ ఖాళీల పూరణ జరిగింది. అయితే అందులో ఆయన పలుకుబడి కానీ, ప్రమేయం కానీ ఏమీ లేదు. తిక్క వరపు సుబ్బరామరెడ్డి, జెడి శీలంలు సోనియాగాంధీ దగ్గర తమకున్న పలుకుబడిని వాడి, సీట్లు సంపాదించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రషీద్ అల్వాని అధిష్టానమే ఎంపిక చేసింది. ఒక స్థానాన్ని సిపిఎంకు ఇచ్చారు. ఈసారి మొత్తం ఆరు ఖాళీలు ఏర్పడుతున్నాయి. ఇందులో తెలుగుదేశం ఒకటి గెలుచుకోగలుగు




తుంది. గతంలో సిపిఎంకు ఇచ్చారు కాబట్టి, ఈసారి సిపిఐకు ఒక స్థానంలో అవకాశం ఇవ్వబోతున్నారు. మిగిలిన నాలుగు స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవచ్చు. ఈ నాలుగింటిలో కనీసం రెండు స్థానాలనైనా తన ఇష్ట ప్రకారం కేటాయించాలన్నది ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కోరిక. ఆ రెండు స్థానాలలో ఒకటి తన అర్ధ శరీరం వంటి మిత్రుడు కెవిపి రామచంద్రరావుకు; మరొకటి తనంటే పడి చచ్చే అభిమాని పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్‌రెడ్డికి ఇప్పించాలన్నది ముఖ్యమంత్రి కోరిక.

అయితే ఆయన కోరిక అంత సులభంగా నెరవేరే సూచనలు కన్పించడం లేదు. రాజ్యసభపై మోజు పెంచుకున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగి పోతుండడమే అందుకు కారణం. పైన చెప్పిన ఇద్దరు కాక - పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావుకు, ఏఐసిసి కార్యదర్శి సుధాకరరెడ్డి, కేంద్ర మంత్రి దాసరి నారాయణరావు, రాష్ట్ర



మంత్రి ఎం.సత్యనారాయణరావు వంటి వారు చాలామందే వీటికి ఆశ పడుతున్నారు. కేంద్ర క్యాబినెట్ మంత్రులు, సీనియర్ నేతలు అర్జున్‌సింగ్, హెచ్‌కె భరద్వాజ కూడా ఆంధ్ర నుంచి రాజ్యసభకు ఎంపిక కావాలని కోరుకుంటున్నట్లు చెప్తున్నారు. వీరిద్దరిలో కనీసం ఒకరికైనా ఇక్కడ నుంచి అవకాశం కల్పించక తప్పని పరిస్థితి వుందని విశ్వసనీయ సమాచారం. గత ఎన్నికలలో ఇక్కడ నుంచి గెలిచిన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌వాది రషీద్ అల్వి పదవీ కాలం రెండేళ్లతో ముగుస్తుంది కాబట్టి, మరొకసారి ఆయనకు అవకాశం ఇవ్వక తప్పదని అంచనా. అంటే ఒక స్థానం కేంద్ర క్యాబినెట్ మంత్రులలో ఒకరికి, మరొక స్థానం రషీద్ అల్వికి కేటాయిస్తే, మిగిలేది రెండంటే రెండు మాత్రమే.

ముఖ్యమంత్రి ఆప్తమిత్రుడు కెవిపి రామచంద్రరావుకు రాజ్యసభ స్థానంపై చాలాకాలం నుంచే మోజు వుంది. 1989లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడే ఆయన ముచ్చట తీర్చాలని వైఎస్ ప్రయత్నించారు. కానీ వీలు పడలేదు. ఆ



తర్వాత ప్రతి ఎన్నికలోను కాంగ్రెస్ అభ్యర్థిగా కెవిపి పేరు ప్రతిపాదిస్తూనే వున్నారాయన. అయితే అప్పట్లో ఢిల్లీ లాబీలలో వైఎస్‌కు పెద్దగా పలుకుబడి వుండేది కాదు కాబట్టి, ఆ ప్రతిపాదనలు ఫలించలేదు. ఇప్పుడాయన ముఖ్యమంత్రి. ఆ స్థానంలోకి వచ్చిన తర్వాత కూడా తన స్నేహితుడి ముచ్చట తీర్చలేక పోతే, ఇక స్నేహితానికి అర్థం ఏమి వుంటుంది. పైగా ఆయన ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆయన బాధ్యతలలో నూటికి తొంభై శాతం కెవిపి మోస్తున్న విషయం తెలిసిన సంగతే. ఇటు రాజకీయంగా పార్టీలో సమస్య తలెత్తినా, అటు పాలనా పరంగా ప్రభుత్వంలో చీకాకులు వచ్చినా సమస్య పరిష్కార బాధ్యత కెవిపి మీదనే పడుతున్నది. పార్టీ పదవుల పంపకం, ఢిల్లీ పెద్దల కోరికలు తీర్చడం కూడా కెవిపి డ్యూటీలో భాగమే. ఐఎఎస్, ఐపిఎస్ పోస్టింగ్‌లన్నీ ఆయన సలహా ప్రకారమే నడుస్తాయి. తనకప్పచెప్పిన ఏ పనిలోను, వైఎస్‌కు చీకాకు ఎదురు కాకుండా, ఎవరి నుంచీ ఫిర్యాదు రాకుండా చూడడంలో కెవిపి ప్రదర్శిస్తున్న రాజకీయ చాతుర్యం, లౌక్యం అనితర సాధ్యమైనవి. అందుకు కృతజ్ఞతగా అయినా రామచంద్రరావును రాజ్యసభకు పంపడం తప్పనిసరి. పైగా ఆయన ఢిల్లీకి వెళ్తే ముఖ్యమంత్రికి దాలా మేలు కల్గుతుంది. ఢిల్లీ పెద్దల ఇష్టాఇష్టాలు ఎప్పుడేరకంగా మారుతాయో ఎవరూ ఊహించలేరు. వారి దయ తప్పితే రాష్ట్రంలో ఎంత బలం వున్నా లేనట్లే లెక్క. అందువల్ల తన స్వంత మనిషిగా కెవిపి ఢిల్లీలో వుంటే అధిష్టానం కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టి తగు జాగ్రత్తలు

కొరవ 7వ పేజీలో

21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతిభ చిన్నపిల్లల హాస్పిటల్

అరవిందనగర్, జిల్లా కోర్టు ఎదురుగా, నెల్లూరు. ఫోన్: 2328281

ప్రతిష్ఠాత్మక కేంద్రీయ వైద్య సంస్థ (J.I.P.M.E.R) పాండిచ్చేరి నందు చిన్న పిల్లల వైద్యంలో ఉన్నత విద్య నభ్యసించి నెల్లూరు నగరంలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక వైద్య పరికరములతో చిన్న పిల్లల వైద్యశాలను ప్రారంభించి ఎన్నోక్లిష్టమైన చిన్న పిల్లల మరియు పురిటి పిల్లల జబ్బులకు చికిత్స చేసి, ఎందరో చిన్నారుల ప్రాణాలు నిలిపి వారి జీవితాలలో వెలుగు రేఖలు నింపి, మంచి హస్తవాసి కలిగి, ఎన్నో ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరములు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి అశేష ప్రజాదరణ పొంది, వైద్య రంగంలో నైతిక విలువలకు కట్టుబడి పేద, సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న

డా॥ఎ.పెంచలయ్య M.D., D.C.H.(J.I.P.M.E.R) గారు

హాస్పిటల్ ప్రారంభించి నేటికి 21 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భముగా

మా హృదయ పూర్వక శుభాభినందనలు.

బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు



డా॥ఎ.పెంచలయ్య M.D.D.C.H.(J.I.P.M.E.R) చిన్నపిల్లల మరియు పురిటి పిల్లల వైద్యనిపుణులు

వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 9.2.06తేది నెల్లూరు జూబ్లీ హాస్పిటల్‌లోని రోగులకు రొట్టెలు, పండ్లు పంచడం జరిగింది.

ఆహ్వానము

నెల్లూరు జిల్లా వెలమ సంఘం నూతనంగా నిర్మించిన

చాగణం భాస్కరరావు భవన్‌ను తేది16.2.06 గురువారం

శ్రీ మోపూరు సుందరరామయ్య గారు ప్రారంభిస్తారు.

ఉ॥ 8గం॥ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

12గం॥ విందు

2గం॥ సర్వ సభ్య సమావేశం

4గం॥ శ్రీ మోపూరు వేణుగోపాలయ్య గారిచే ఆధ్యాత్మిక ప్రవచనములు

ఈ కార్యక్రమాలకు వెలమ వారందరూ విచ్చేయవలసిందిగా కోరుతున్నాము

ఇట్లు

కార్యవర్గము

నెల్లూరు జిల్లా వెలమ సంఘం

ఐ.నెం.189/97

పోలీసు కాలనీ, ఎ.కె.నగర్, నెల్లూరు.

నెల్లూరు ప్రజల పుత్రిక - నిజాల నిప్పు కణిక

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాతతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

మీ ఆశలకు ఇప్పుడు జమీన్‌రైతు



గొడుగు పట్టింది

చందా ఒకటే - లాభాలు రెండు

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "2 ఫోల్డ్" గొడుగు ఉచితం

కేవలం రూ.150లు



జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి

ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!

(1-12-2005 నుండి 31-3-2006వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డిడి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు చెప్పే నిజాలు - అక్రమార్కుల గుండెల్లో శరాఘాతాలు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.